ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

| | పిరెంట్‌ద్వారా రు.పై. | పోస్టుద్వారా రు.పై. |
|---|---|---|
| ఒక మాసానికి | 5-50 | 6-25 |
| మూడు మాసాలకు | 16-50 | 18-25 |
| ఆరు మాసాలకు | 32-25 | 36-50 |
| సంవత్సరానికి | 64-50 | 73-00 |

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

సంపుటి 13 : : సంచిక 212 | విజయవాడ, ఫిబ్రవరి 10, 1973 శనివారం | 6 పేజీలు : 18 పైసలు (Inclusive of Excise Duty)

మఫత్‌లాల్ గ్రూప్ మిల్సు కట్‌పీసెస్ వస్త్రములు
100% పెరీన్ మరియు 67%, 33% పెరీన్‌కాటన్
చీరలు, షర్టింగులు, కోటింగులు సరికొత్త రకములు
పశ్చిమ గోదావరి జిల్లాలో మా స్టాకిస్టులవద్ద
ఒకే ధరకు అమ్మబడును.
గొల్లు వెంకన్న అండ్ కో,
మఫత్‌లాల్ గ్రూప్ మిల్సు కట్‌పీసెస్ క్లాత్ మర్చంట్స్
భీమవరం టౌన్ - ఫోను నెం. 274

122876

# "శ్రీ బి.వి. వైఖరి నర్సారావుపేట తీర్మానాలకు భిన్నంగా లేదు"

## హైదరాబాద్‌లో ఆచార్య ఎన్. జి. రంగా ప్రకటన

## ఎట్టి చర్చలు జరిగినా ముందు సి. ఆర్. పి. ని ఉపసంహరించాలని పునరుద్ఘాటన

హైదరాబాద్, ఫిబ్రవరి 9—

నర్సరావుపేటలో అఖిలపక్ష కార్యాచరణ సంఘం గైకొన్న నిర్ణయాలకు కాంగ్రెసు నాయకులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వైఖరి ఏ మాత్రం భిన్నంగాలేదని తాను గట్టిగా అభిప్రాయ పడుతున్నట్టు ఆచార్య రంగా నేడిక్కడ చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుత సంక్షోభం పరిష్కారానికి అర్థవంతమైన ఎట్టి చర్చలు జరిగినా అని ప్రధానికి, శ్రీ సుబ్బారెడ్డి అధ్యక్షుడుగా వున్న కమిటీకి మధ్య మాత్రమే జరగాలని ఆయన అన్నారు. అందుకు కూడా ముందుగా ప్రభుత్వం సి. ఆర్. పి. ని, సైన్యాన్ని ఉపసంహరించుకొనాలని, ఎన్.జి.ఓ.లు ఇతరులపై గైకొన్న చర్యలను ఉపసంహరించుకొనాలని శ్రీ రంగా చెప్పారు.

ఆందోళన సందర్భంలో మరణించిన వారివల్ల ఆలస్యంగానైనా ప్రధాని పోను తూతి తెలియజేసినందుకు శ్రీ రంగా హర్షం వెలిబుచ్చారు.

పైనికులు, పోలీసుల దమనకాండను ప్రజలు వీరోచితంగా ఎదుర్కొంటున్న సమయంలో అహింసావిధానానికి అంకితమై వున్న కాంగ్రెసువాదులు, ఇతరులు తోక్కివేసుకొనగలరని ప్రధాని భావించడం సమంజసమా? అని ఆయన ప్రశ్నించారు. ఏమైక్యతా వాదులు అనబడే వారివల్ల పిత్వాపడతోను, పైనికబలం ఆధారంగాను ప్రధాని అమలు పరుపోదారులు వ్యవహరిస్తున్న ప్పుడు ఇది సాధ్యంకాగలదా? అని ప్రశ్నించారు.

శ్రీ రంగా నేడు నగరంలో పెక్కు రిలే నిరాహారదీక్ష శిబిరాలను సందర్శించారు.

తెలంగాణా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ పోరం నిర్ణయాలమేరకు వారు రిలే నిరాహారదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు.

మాను ఇక్కడ వుండగా ప్రత్యేక తెలంగాణా కోరుతున్న కాంగ్రెసువాదులతో ఫలప్రదమైన చర్చలు జరిపినట్టు శ్రీ రంగా చెప్పారు.

## కర్ట్‌వాల్డీమ్ బంగ్లాదేశ్ పయనం

రావల్పిండి, ఫిబ్రవరి 9— బహ్యరాజ్య వ్యవహార మంత్రి ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ నేడు విమానంలో బంగ్లాదేశ్‌కు బయలుదేరి వెళ్ళారు. పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో తమ పదవిని చర్చల జరపడం వల్ల ఆలస్యమవుతున్న నేపథ్యంలో ఒక గంట ఆలస్యంగా వాల్డీమ్ ఢాకా బయలుదేరారు.

నేటి మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో ప్రసంగించిన తరువాత వాల్డీమ్ ప్రెసిడెంట్‌ను కలుసుకున్నారు.

భుట్టో యుద్ధఖైదీల తరలింపు వివరాలు తనను అడిగినప్పుడు ఇదే ప్రశ్నించారని వాల్డీమ్ అన్నారు.

రహమాన్‌ను యుద్ధఖైదీల విడుదలకు అనుకూలంకలదంగా ఏర్పరిచే విధానం గురించి తరిగించగల మని వాల్డీమ్ చెప్పారు.

## 'సినీమాలలో ఇందిర దృశ్యాలు బహిష్కరించాలి'

### గృహాలలో కూడా ఫొటోలు వుంచరాదని ఆంధ్ర మహిళలకు 'ఆంధ్రసేన' విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 9—"ఆంధ్రసేన" కోరికకారి శ్రీ గడ్డిపాటి రామమూర్తిగారు ఈ కింది విధంగా తెలియజేశారు:

"రెండు నెలలుగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు పోరాడుతున్నాం. ఎంతో మంది ఆంధ్రమాత పుత్రులు వీరస్వర్గాన్ని అలంకరించారు. ఏ త్రికి జరుగనటువంటి అవమానం ఆంధ్ర స్త్రీకి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అధికారంలో జరిగినది.

శ్రీ అబల కాదని, సబలేనని నిరూపించుకోడానికి ఇది చక్కని తరుణం. స్త్రీలందరు ఉత్సాహంతో ఈ ఉద్యమంలో పాల్గొని ఆంధ్ర మహిళ ప్రపంచ మహిళలలో కెల్లా ఆదర్శ మహిళగా నిలవాలి. ఈనాడు "ఆంధ్రసేన" ఇంత త్వరలో ప్రజలను గుర్తించబడినదనడం కేవలం 'ఆంధ్రసేన' సోదరీమణుల తలవని చెప్పుకోడానికి 'ఆంధ్రసేన' వెనుకాడదు. మా 'ఆంధ్రసేన' సోదరీమణులను మాతో సహకరించడానికి ప్రోత్సాహిస్తున్న తల్లిదండ్రులను మే మెన్నటికి మరువలేం. ఆంధ్ర స్త్రీ సమాన హక్కుల కోసం సాంఘిక గుర్తింపు కోసం ప్రత్యేకాంధ్ర సాధించిన తరువాత కూడా 'ఆంధ్ర సేన' పోరాడుతలచుకున్నది.

ప్రధాని చేసిన దారుణకార్య లన్నింటికి నిరసనగా ఆంధ్రలో ఏ ఇంటిలోను ఇందిరా గాంధి ఫొటో ఉండకూడదని, పాతవికాని, కొత్తవి కాని సినిమాలలో ఇందిరా గాంధి వున్న దృశ్యాలను తొలగించి ప్రదర్శించాలి. న్యూస్‌రీల్సులో ఇందిరాగాంధి వుంటేవాటిని పూర్తిగా బహిష్కరించాలి. వీటన్నిటిని తరిసింగా అవలంబించవలసినదిగా "ఆంధ్ర సేన" సభ్యులకు "ఆంధ్రసేన" కేంద్ర కమిటీ తరపున తెలియచేయబడుతుంది. ఈ విషయంలో ఆంధ్ర సోదరీమణులందరు మా 'ఆంధ్రసేన' సభ్యులకు సహాయపడ వలసిందిగా కోరుతున్నాం.

## శ్రీ సుబ్బారెడ్డికి వైద్యపరీక్ష

### కర్నూలు ఆస్పత్రిలో చేరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 9— మాజీ ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని వైద్య పరీక్ష నిమిత్తం ఇక్కడి జనరల్ ఆస్పత్రిలో చేర్చారు.

శ్రీ సుబ్బారెడ్డి రెండు రోజులు ఆస్పత్రిలో వుంటారు.

## నేడే విజయవాడలో చలన చిత్ర వాణిజ్య వ్యాపారుల ప్రదర్శన

విజయవాడ, ఫిబ్రవరి 9— ప్రత్యేక రాష్ట్ర కోర్కెవల్ల సంక్షోభ సూచకంగా ఆందోళన సందర్భంగా మృతి చెందిన వారి స్మృతికి జోహార్లర్పించడానికి రేపు ఉదయం 8.30 గంటలకు మౌన ప్రదర్శనం జరుగుతుందని ఆంధ్ర చలనచిత్ర వాణిజ్య మండలి గౌరవ కార్యదర్శి శ్రీ ఎం. సీతారామయ్య నేడొక ప్రకటనలో తెలియజేశారు ఈరోజు పిలిచాంబర్ భవనంవద్ద నుంచి 8.30 గంటలకు బయలుదేరుతుంది. ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు అడ్వర్టైజింగ్ ఏజెన్సీలు అందుకు సంబంధించిన ఇతర ఏజెన్సీలకు చెందిన సభ్యులు ఆ ప్రదర్శనలో పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈరోజు చాంబర్ భవనంవద్ద నుంచి బయలుదేరి వెల్కం హోటల్ సెంటర్, కెనాల్‌రోడ్డు, ప్రభుత్వ ఆస్పత్రి మీదుగా టౌన్ టౌన్‌కు వెళ్ళి, అక్కడినుంచి తిరిగి పిడబ్ల్యుడి గ్రౌండ్స్‌కు చేరుకొంటుందని ఆయన తెలియజేశారు.

## ఆంధ్ర న్యాయవాదుల సభలు వాయిదా

విజయవాడ, ఫిబ్రవరి 9 — ఈ నెల 15వ తేదీన కాకినాడలో జరగవలసిన ఆంధ్ర న్యాయవాదుల సభలు ప్రయాణ సౌకర్యాలు సరి లేనందున నిరవధికంగా వాయిదా పడినట్లు న్యాయవాదుల కార్యాచరణ సమితి అధ్యక్ష, ఉపాధ్యక్షులు (శ్రీ ఎం. వి. రామమూర్తి, శ్రీ ఎం.వి. శాస్త్రి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొనారు.

14 వ తేదీన కాకినాడలో జరగవలసిన కార్యాచరణ సంఘం సమావేశాలు కూడా వాయిదా పడినవని వీరు ప్రకటించారు. దీనికిముందుగా సెక్రటేరియట్ సమావేశం 13 వ తేదీన బెజవాడ బార్ అసోసియేషన్ ఆవరణలో జరుగుతుందని వారు అన్నారు.

## దక్షిణ రైల్వేలో బొగ్గు నిల్వల తగ్గుదల

### విజయవాడడివిజన్‌లో రైళ్ళకు అంతరాయం ఫలితం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9— విజయవాడ డివిజన్‌లో కొద్దిరోజులుగా బొగ్గు రవాణా నిలిచిపోవడంతో దక్షిణ రైల్వేలో పెక్కులోకో షెడ్డులలో బొగ్గు నిల్వలు తగ్గిపోయినవి.

ఎన్నూరు, మద్రాస్ బేసిన్‌బ్రిడ్జి విద్యుత్ కేంద్రాలలో బొగ్గు ఇక మూడు రోజులకు మాత్రమే సరిపోతుంది.

భద్రావతి ఉక్కు ఫ్యాక్టరీలోను, దక్షిణాది సిమెంట్ ఫ్యాక్టరీలలోను బొగ్గు నిల్వలు మిక్కిలి తగ్గిపోయినట్టు తెలుస్తున్నది. మిగిలిన పరిశ్రమలలో ముడిపదార్థాల కొరత ఏర్పడింది.

ఆహార ధాన్యాలు బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తులవంటి అత్యవసర గుడ్స్ రవాణా ప్రాధాన్యమైన మార్గాలద్వారా జరపడానికి రైల్వేబోర్డు యోచిస్తున్నది. అయితే, ఈ రవాణా మిక్కిలి పరిమితంగామాత్రమే పాదిస్తుంటుంది.

విజయవాడ డివిజన్‌లో పెక్కు స్టేషన్లు, యార్డు లోకోషెడ్స్, కంట్రోల్ ఆఫీసులు క్యాబిన్‌లలో చాల రోజులుగా ఉద్యోగులు డ్యూటీలో లేరు. వలిలో చేరితే తీవ్ర పరిణామాలు తప్పవని ఉద్యోగులను ఆందోళనకారులు బెదిరిస్తున్నట్టు తెలుస్తున్నది.

రైల్వే ఉద్యోగులు బయటకు వెళ్ళకుండా చూడడానికి ఆందోళనకారులు ఇట్టు ఇట్టుగా వారి ఇళ్ళకు వెడుతున్నారని రైల్వే బోర్డుకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. ఉద్యోగులను పనిచేయనీయకుండాలని పంతంగా బయటకు పంపివేస్తున్నట్టు తెలుస్తున్నది. కొన్ని చోట్ల కొంతమంది ఉద్యోగులను అవహరించినట్టు తెలుస్తున్నది.

ఇంతవరకు డివిజన్‌లో 90 విద్రోహ చర్యలు, 140 దహన సంఘటనలు జరిగినవి. స్టేషన్లను, వ్యాగన్లను దోపిడీ చేసిన సంఘటనలు ఎనిమిది. వ్యాగన్లకు నష్టం కలిగించిన సంఘటనలు 31 వున్నాయి.

31మంది రైల్వే ఉద్యోగులకు గాయాలు తగిలినవి. వీరిలో ఒకరు మరణించారు. ఒక డీజిల్ ఇంజన్‌ను తగులబెట్టారు. రక్షణ వికేవన్స్ వ్యవస్థను భగ్నపరచిన సంఘటనలు 165 జరిగినవి.

విజయవాడ రైలు స్టేషన్‌కు కావలి కాస్తున్న సి. ఆర్. పి. ని. స్టేషన్‌కు రాకపోకలను నిరోధిస్తూ పికెటింగ్ జరుపుతున్న ఆంధ్ర ప్రజా సంఘ సభ్యులను ఈ ఫొటోలలో చూడవచ్చు

## "ఆంధ్రప్రాంతంలో సాధారణ పరిస్థితి పునరుద్ధరణ నా ప్రధాన లక్ష్యం"

### ఇందుకు తగు చర్యలు గైకొనగలమని విజయవాడలో శ్రీ శరిన్ ప్రకటన

### శాంతిభద్రతల పరిస్థితి గురించి జిల్లా, రైల్వే అధికారులతో చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 9—

ఆంధ్ర ప్రాంతంలో సాధారణ పరిస్థితి పునరుద్ధరణ తన ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. సి. శరిన్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ శరిన్ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి నేడిక్కడకు వచ్చారు. ఆయన ఈ సందర్భంలో విద్రోహ చర్యలకు పాల్పడుతూ, ప్రజలకు వీలైనంత తక్కువ ఇబ్బంది వుండేటట్టుగా సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు చర్యలు గైకొనగలమని అన్నారు.

అయితే, శాంతి భద్రతలకు భంగంకలిగించడానికి ఎవరైనా వ్యవహరిస్తే వారి విషయంలో గట్టిగా వ్యవహరించగలమని శ్రీ శరిన్ స్పష్టం చేశారు.

ప్రజలు విజంగా ఏమి అభిప్రాయపడుతున్నారో దాన్ని బాహాటంగా చెప్పలేకపోతున్నారని, దానికి కారణం కొంతమంది భయపెట్టడం, బెదిరించడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ పరిస్థితి దురదృష్టకరమని శ్రీ శరిన్ చెప్పారు.

ఆందోళన సందర్భంలో విద్రోహ చర్యలు, ఎటుత్వ, ప్రయివేట్ ఆస్తులకు జరిగిన నష్టాలను గురించి ప్రస్తావిస్తూ, దౌర్జన్య చర్యలను ఇప్పటికీ ఒక్క వాయకుడు కూడా ఖండించకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ముఖ్యంగా వలపుడు గాయపడ్డానికి దారితీసిన ప్యాసింజరు రైలు పడిపోయినప్పుడు కూడా నాయకులు ఖండించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.

### పత్రికల పాత్ర

దౌర్జన్య చర్యలను విడనాడవలసిందిగా ప్రజలను అర్థించడంద్వారా సరియైన వాతావరణం సృష్టించడంలో పత్రికలు తోడ్పడ వచ్చునని శ్రీ శరిన్ అన్నారు.

### ఉన్నతాధికారులతో శ్రీ శరిన్ చర్చలు

శ్రీ శరిన్ ఇక్కడ దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. ఎస్. బార్‌తోసహా జిల్లా, రైల్వే ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు.

వారు శాంతిభద్రతలను కాపాడడం, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం కాకుండా నిరోధించడానికి గైకొనవలసిన చర్యల గురించి చర్చించినట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా వీరు రైల్వేలు, పెట్రోలు కమ్యూనికేషన్స్, తంతి తపాలా శాఖల కార్యాలయాల భద్రత విషయం గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

శరిన్ తన చర్చల గురించి వివరించనప్పటికి, విజయవాడ-వాల్తేరు సెక్టర్‌లో ప్రాంతీయ సైన్యం సహాయంతో గూడ్సు రైళ్ళ రాకపోకలను పునరుద్ధరించే విషయమై చర్చించినట్టు తెలుస్తున్నది.

### గెస్టు హౌస్ వద్ద ప్రదర్శనలు

ప్రభుత్వ గెస్టుహౌస్‌లో చర్చలు జరుగుతుండగా కొంతమంది మహిళా ఆందోళనకారులు ఆ ప్రక్క రోడ్డుపై జీపులో "శరిన్ గో బ్యాక్", "మాకు ప్రత్యేక ఆంధ్ర కావాలి" అని నినాదాలు చేస్తూ వెళ్ళారు.

ఒక లారీలో పెక్కుమంది విద్యార్థులు కూడా అట్టి నినాదాలు చేస్తూ ప్రదర్శనలు చేశారు. గెస్టుహౌస్ వద్ద పెద్దఎత్తున పైనిక బందోబస్తు చేశారు.

ఉదయం విజయవాడ పందిళ్ళించి అధికారులతో చర్చలు జరిపిన అనంతరం గవర్నర్ సలహాదారు శ్రీ శరిన్ గుంటూరు వెళ్ళారు. అక్కడి అధికారులను కలుసుకున్న అనంతరం గన్నవరం నుంచి విమానంలో హైదరాబాద్ వెడతారు.

## విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద మహిళల పికెటింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 9—ఎనిమిదింటల నుంచి రైల్వేస్టేషన్‌వద్ద పికెటింగ్‌చేయా రోడుకు అడ్డంగా కూర్చుని ఎవరినీ వెళ్ళనీయలేదు. సత్యాగ్రహం జట్టుకు శ్రీమతి కోనేరు అన్నపూర్ణమ్మ నాయకత్వం వహించారు.

శ్రీలేకాక మరి 20 మంది ఆంధ్రసేన, ఆంధ్ర అమరసేన సభ్యులు కూడా స్టేషన్ వద్ద పాల్గొన్నారు.

పికెటింగ్‌వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### సోనార్ ఆంధ్ర యూత్ సెంటర్

గవర్నర్ పేట బందరు రోడ్డులో సోనార్ ఆంధ్ర యూత్ సెంటర్ ఆధ్వర్యాన నిటీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీషేక్ బందూసాహెబ్ ప్రత్యేకాంధ్ర ఎజాకాన్ని ఆవిష్కరించారు.

అక్కడ జరిగిన బహిరంగసభకు డాక్టర్ బందార్లా శంకర్ అధ్యక్షత వహించారు.

శ్రీ యుకులు మంత్రవాది విశ్వనాథరావు, పాటిబండ సుందరరావు, వత్తిరాజు వెంకట కృష్ణారావు, డాక్టర్ టి. సి. వి. మునిరెడ్డి, డాక్టర్ పి. వసుంధరాదేవి ప్రభృతులు ప్రస్తుత ఆంధ్రోద్యమ ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగించారు.

శ్రీమతి వి. లలిత, శ్రీ బొమ్మడి వర సింహారావు, శ్రీ ఆనిపే ప్రభృతులు సభకు ఏకాకావిష్కరణకు వాయకత్వం వహించారు.

తొలుత యూత్ సెంటర్ అధ్యక్షులు శ్రీ పి. మురళీమోహన్ స్వాగతం చెప్పారు.

కార్యదర్శి: శ్రీ కె. వెంకటనత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

## ఒరిస్సా అసెంబ్లీలో ప్రతిపక్షాల సమాఖ్య

### శ్రీ బిజూ పట్నాయక్ నాయకునిగా ఎన్నిక

భువనేశ్వర్, ఫిబ్రవరి 9— ఒరిస్సా అసెంబ్లీలో ఏర్పడిన అమ్మడి ప్రతిపక్ష సమాఖ్యకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ నాయకులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు.

"ఒరిస్సా ప్రగతి లెజిస్లేటర్ పార్టీ" అనబడే ఈ సమాఖ్యలో స్వతంత్ర పార్టీకి చెందిన 24 మంది, ఉత్కళ కాంగ్రెసుకు చెందిన 18 మంది ఇండిపెండెంటు కాంగ్రెస్ గ్రూపుకు చెందిన ఆరుగురు లెజిస్లేటర్లు శాసనసభలో మాత్రమే ఒక పార్టీగా వ్యవహరిస్తారు.

శ్రీ పట్నాయక్ పేరును శ్రీ ఆర్. ఎస్. పింగ్ దేవ్ ప్రతిపాదించారు.

కాంగ్రెసుకు వ్యతిరేకంగా వెలకొల్పబడిన జాతీయ ప్రభుత్వానికి వాయకత్వం వహించవలసిందిగా కోరే నిమిత్తం శ్రీ పట్నాయక్ శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌ను 11 వ తేదీన కలకత్తాలో కలుసుకుంటాడు.

1954 జెనీవా ఒప్పందం ప్రకారం కంబోడియా ప్రాతిమిక జాతీయ హక్కులను గౌరవించాలని ఉత్తర వియత్నాం, కంబోడియా మాజీ ప్రభుత్వాధినేత ప్రిన్స్ నరోడమ్ సిహనోక్ విన్న అమెరికాకు విజ్ఞప్తి చేశారు.

### సోనార్ ఆంధ్ర యూత్ సెంటర్

గవర్నర్ పేట బందరు రోడ్డులో సోనార్ ఆంధ్ర యూత్ సెంటర్ ఆధ్వర్యాన నిటీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీషేక్ బందూసాహెబ్ ప్రత్యేకాంధ్ర ఎజాకాన్ని ఆవిష్కరించారు.

అక్కడ జరిగిన బహిరంగసభకు డాక్టర్ బందార్లా శంకర్ అధ్యక్షత వహించారు.

శ్రీ యుకులు మంత్రవాది విశ్వనాథరావు, పాటిబండ సుందరరావు, వత్తిరాజు వెంకట కృష్ణారావు, డాక్టర్ టి. సి. వి. మునిరెడ్డి, డాక్టర్ పి. వసుంధరాదేవి ప్రభృతులు ప్రస్తుత ఆంధ్రోద్యమ ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగించారు.

శ్రీమతి వి. లలిత, శ్రీ బొమ్మడి వర సింహారావు, శ్రీ ఆనిపే ప్రభృతులు సభకు ఏకాకావిష్కరణకు వాయకత్వం వహించారు.

తొలుత యూత్ సెంటర్ అధ్యక్షులు శ్రీ పి. మురళీమోహన్ స్వాగతం చెప్పారు.

కార్యదర్శి: శ్రీ కె. వెంకటనత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

## స్వేచ్ఛామండలం ప్రతిపాదనకు తెలంగాణా నాయకుల వైముఖ్యం

### హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేయడానికి వీలు లేదనికూడా స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 9— హైదరాబాద్‌ను స్వేచ్ఛామండలం చేయాలని, లేదా కేంద్రపాలిత ప్రాంతంగా మార్చాలని వచ్చిన సూచనలవల్ల వివిధవర్గాలవారు, నాయకులు పూర్తి వైముఖ్యాన్ని ప్రదర్శించారు.

జంటనగరాలను తెలంగాణానుంచి విడదీయడానికి ఇది ఒక దుష్టపన్నాగమని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు.

ఇది తీవ్రమైన కవ్వింపు చర్య అని, అట్టి ప్రయత్నాన్ని తెలంగాణా ప్రజలు పూర్తిగా ప్రతిఘటిస్తారని ఆయన అన్నారు.

అట్టి ప్రతిపాదనలకు వ్యతిరేకంగా పోరాడడానికి సన్నద్ధంగా వుండాలని ఆయన తెలంగాణా ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు, యువకులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రజలను సంతృప్తిపరిచడం కోసం హైదరాబాద్‌ను స్వేచ్ఛామండలంగా చేయడానికి ప్రయత్నిస్తే, అది తెలంగాణాప్రజల ఆత్మగౌరవానికి భంగకరమని, ఏ మాత్రం ఆమోదయోగ్యంకాదని లోకసభ సభ్యులు శ్రీ మణి, శ్రీ మల్లిఖార్జున్ పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను హైదరాబాద్‌లో నెలకొల్పడం తమకు హర్షణీయమేకాని జంటనగరాలను కేంద్రం అదీనంలోకి తీసుకొనడానికి మాత్రం తెలంగాణా ప్రజలు అంగీకరించరని రాష్ట్ర అసెంబ్లీలో మజ్లిస్ సభ్యుడు శ్రీ వసీ ఉర్ రహమాన్ పేర్కొన్నారు.

వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగావకాశాలు వున్న ప్రాంతం రాజధాని మాత్రమేనని, దానిని స్వేచ్ఛమండలంగా లేదా కేంద్రపాలిత ప్రాంతంగా చేస్తే తెలంగాణా వారికి నష్టమని, దీనిని వారు సహించజాలరని ఆయన హెచ్చరించారు.

## ఇద్దరు, ముగ్గురు మాజీ మంత్రుల ఢిల్లీ పయనం?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 9—కేంద్ర నాయకులతో చర్చలకు ఇద్దరు ముగ్గురు మాజీ మంత్రుల ఒకటి, రెండు రోజులలో ఢిల్లీ వెళ్ళగలరని ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

## ప్రధాని ప్రకటనపై అమెరికా వ్యాఖ్యపట్ల ఢిల్లీ వర్గాల విస్మయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి9—"ఒక ఆసియా" సమావేశంలో వియత్నాం సమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేసిన వ్యాఖ్య భారత నాయకులు పెక్కుపార్టీలు వెలిబుచ్చిన అభిప్రాయాలను పునరుద్ఘాటించడం తప్ప మరేమీకాదని ఇక్కడ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

ప్రధాని ఇందిరా గాంధి వ్యాఖ్యలకు అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి డార్లెస్ బ్రేవిన్న అత్యంతరం చెప్పారు.

ఈ విషయాన్ని భారత రాయబారి శ్రీ ఎల్. కె. ఝా ధృవీకరించారు. తీసుకొని రావలసిందిగా అమెరికా విదేశాంగ మంత్రి రాజర్స్ తన సహాయ మంత్రి జోసెఫ్ సిస్కోను కోరారు.

అమెరికా విదేశాంగశాఖ వ్యాఖ్యలపట్ల ఢిల్లీలో పరిశీలకులు విస్మయం వెలిబుచ్చారు.

## "మొయినిహాన్ ఢిల్లీయాత్ర వాయిదా పడలేదు"

### అమెరికన్ అధికారవర్గాల ప్రకటన

### ఇండియాలో వాషింగ్టన్ కొత్త రాయబారితో ఆసియా పరిస్థితి గురించి నిక్సన్ చర్చలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 9— ఇండియాలో అమెరికా రాయబారిగా నియమితులైన డేనియల్ పాట్రిక్ మొయినిహాన్‌తో నిన్నరాత్రి ప్రెసిడెంట్ నిక్సన్ చర్చలు జరిపారు.

శ్రీ మొయినిహాన్ ఢిల్లీ యాత్ర వాయిదా పడినన్న వార్తలను వైట్‌హౌస్ ప్రతినిధి ఖండించారు.

శ్రీ మొయినిహాన్‌తో ప్రెసిడెంట్ నిక్సన్ ఇండియా, ఆగ్నేయ ఆసియా పరిస్థితి గురించి చర్చించినట్టు తెలుస్తున్నది.

తన పదవిలో చేరడానికి మొయినిహాన్ ప్రయాణం వాయిదాపడినన్న వార్తలకు అధారాలు లేవని వైట్‌హౌస్ ప్రతినిధిచెప్పారు. అయిన వియామకానికి ఇప్పుడే సెనెట్ ధ్రువీకరణ లభించినది.

### న్యూయార్క్ టైమ్స్ ప్రకటన

ఇండియాలో అమెరికా రాయబారిగా నియమితులైన ప్రొఫెసర్ డేనియల్ పాట్రిక్ మొయినిహాన్ వచ్చే ఆదివారం ఢిల్లీ ప్రయాణం అమెరికా ప్రభుత్వం సలహాపై ఆగిపోయినట్టు న్యూయార్క్ టైమ్స్ ఎత్తిక తెలియజేసింది.

ఆసియాలో అమెరికా విధానం పై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చేసిన వ్యాఖ్యల పరిణామంగా ఈ పరిణామం సంభవించినట్టు ఆ పత్రిక తెలియజేసింది.

### అమెరికా వైఖరిపై టాస్ వార్తాసంస్థ విమర్శ

వియత్నాంలో అమెరికా బాంబులపై ఇందిరా గాంధి చేసిన వ్యాఖ్యలపట్ల అమెరికా తన అభీష్టాన్ని ఇతర దేశాలపై రుద్దాలన్న ధోరణిలో కలదని టాస్ వ్యాఖ్యానించింది.

అది వర్తమాన ప్రపంచంలో దేశాల మధ్య సంబంధాల ప్రమాణాలకు పరికాదని కూడా టాస్ విమర్శించింది.

ఇండియా సూచనకు అమెరికా అధికార వర్గాల వ్యాఖ్యానం పిడ్డూరంగా వున్నదని టాస్ విమర్శించింది.

1973 ఫిబ్రవరి 10 శనివారం
శ్రీ వికారి నామ సంవత్సరం మాఘ శుద్ధ పంచమి
పంచమిః ఉ॥ 8-34 భరణిః సా॥ 4-36 అష్టమి తె॥ 6-34
వర్జ్యంః తె॥ 4-15 నుంచి 5-45 వరకు

* * * *

1973 ఫిబ్రవరి 11 ఆదివారం
శ్రీ వికారి నామ సంవత్సరం మాఘ శుద్ధ నవమి
నవమిః తె॥ 4-28 కృత్తికః సా॥ 3-34
వర్జ్యంః లేదు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

## అమెరికా ఆగ్రహం

ఇండియా, అమెరికాల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి జరుగుతున్న ప్రయత్నాలకు మరొకసారి విఘాతం కలగనున్నదా? ప్రధాని శ్రీమతి గాంధి ఇటీవల ఆసియా సమైక్యతా మహాసభలో చేసిన ఒక వ్యాఖ్య పట్ల అమెరికా ఆగ్రహాన్నిబట్టి ఈ అనుమానం కలుగుతున్నది.

ప్రధాని శ్రీమతి గాంధి తన ప్రసంగ సందర్భంలో చేసిన వ్యాఖ్య ఇది: "నే నొక ప్రశ్న అడగదలచుకున్నాను. వియత్నాంలో అనుసరించిన యుద్ధ పద్ధతులను, ఆటవికమైన బాంబింగ్‌ను—వాటికి లోనైన ప్రజలు యూరపియన్‌లే అయితే, ఇంత కాలంపాటు సహించడం జరిగి వుండేదా?"

ఈ వ్యాఖ్యపట్ల అమెరికా ప్రభుత్వం తన అసమ్మతిని ఇండియాకు తెలియజేసింది. దాన్ని తాను అర్థంచేసుకోలేకుండా వున్నానని, హర్షించలేకుండా వున్నానని ప్రకటించింది. అంతేకాక, భారత ప్రధాని వ్యాఖ్య తనకు జాతి విద్వేషాన్ని అంటగట్టాలన్న ఉద్దేశంతో చేసినట్టుగా కనిపిస్తున్నదని భావించింది.

నిజానికి, వియత్నాంలో అమెరికా సాగించిన యుద్ధం ఆటవికమైనది, అత్యంత క్రూరమైనది. ఇందులో ఎంతమాత్రం సందేహం వుండనక్కరలేదు. వియత్నాంలో అమెరికా యుద్ధ పద్ధతులను అతి తీవ్రంగా విమర్శించినట్టివి రష్యా, చైనాలవంటి కమ్యూనిస్టు దేశాలు మాత్రమే కాదు; స్వీడన్, కెనడాల వంటి పాశ్చాత్య ప్రజాస్వామిక దేశాలు కూడా నిర్మొగమాటంగా అమెరికాను విమర్శించాయి. ఉదాహరణకు, స్వీడిష్ ప్రధాని అమెరికా యుద్ధ పద్ధతులను నాజీల ఘోరకృత్యాలతో పోల్చడం జరిగింది.

భారత ప్రధాని వ్యాఖ్య చేయడానికి ముందు తాను ఎట్టి సంకుచిత జాతీయవాద దృష్టితోనుగాని, తీవ్రవాద దృక్పథంనుంచిగాని ఆ వ్యాఖ్యను చేయడంలేదని చెప్పుకున్నారు. పైగా ఆ వ్యాఖ్యలోని విమర్శ అమెరికాను మాత్రమే ఉద్దేశించినట్టిది కాదు; వియత్నాంలో అంత దీర్ఘకాలంపాటు యుద్ధం జరగడాన్ని సహించిన యూరపియన్ దేశాలకు కూడా వర్తిస్తుంది.

ఏమైనా, ఇది స్వల్ప విషయం. ఇండియా, అమెరికాలవంటి పెద్ద దేశాల మధ్య సత్సంబంధాల పునరుద్ధరణ ఇంత స్వల్ప విషయాన్ని పురస్కరించుకుని జాప్యం జరగవలసిన అవసరం లేదు. ఇంతకంటె తీవ్ర పదజాలంతో తనను విమర్శించిన చైనాతో అమెరికా సఖ్యత నెరపడంలేదా? ఆర్థికంగా, సైనికంగా ఇండియా తన దృష్టిలో చెప్పుకోదగిన దేశం కానందునే దాని విమర్శను అమెరికా సహించలేకపోతున్నదా?

బంగ్లాదేశ్ స్వాతంత్ర్య సమర సమయంలో ఇండియా వహించిన పాత్ర కూడా ఇదేవిధంగా అమెరికా ఆగ్రహానికి కారణమైంది. తన ప్రమేయం లేకుండా, తన అభీష్టానికి విరుద్ధంగా బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందడం, పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో ఇండియా విజయం పొందడం కూడా అమెరికాకు ఆగ్రహం కలిగించాయి. అప్పటిలో అమెరికా అవలంబించిన వైఖరి కారణంగానే ఉభయ దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇండియాకు తన సహాయాన్ని అమెరికా నిలిపివేయడం కూడా జరిగింది.

తిరిగి ఇటీవల యథాపూర్వ సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు ప్రారంభమైనాయి. ప్రపంచంలోని రెండు పెద్ద ప్రజాస్వామిక దేశాలుగా ఇండియా, అమెరికాల మధ్య స్నేహ సంబంధాలు ఎంతైనా వాంఛనీయం. వాటికి స్వల్పమైన అభిప్రాయ భేదాలను, అపోహలను ఆటంకాలుగా నిలవకూడదు.

## ఇజ్రాయెల్‌తో ముఖాముఖి చర్చలు

### జోర్డాన్ రాజు హుస్సేన్ సంసిద్ధత

వాషింగ్టన్, ఫిబ్రవరి 9— ముందుగా అమోదయోగ్యమైన కార్యక్రమం రూపొందించగలిగితే, ఇజ్రాయెల్‌తో ముఖాముఖి చర్చలు ప్రారంభించడానికి తాను అభిలషిస్తున్నానని జోర్డాన్ రాజు హుస్సేన్ "అమెరికన్ కాంగ్రెస్" సభ్యులకు తెలియచేసినట్టు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

అయితే, 1967 యుద్ధానికి ముందువున్న సరిహద్దులలో స్వల్ప మార్పులు మాత్రమే జరగాలన్న తమ అభిప్రాయాలను హుస్సేన్ పునరుద్ఘాటించారని ఈవర్గాలవారు చెప్పారు.

ఎజండా గురించి చెప్పేటప్పుడు హుస్సేన్, అరిఫ్ మూడాగాలమంచి ఇజ్రాయెల్ సైన్యం ఉపసంహరణ ప్రస్తావన చేయలేదు.

జోర్డాన్ పశ్చిమ తీరావగం ఇజ్రాయెల్ సైన్యాలు ఉపసంహరించాలన్న ముందు షరతు ఎజండాలో వుండాలన్న వాదనను జోర్డాన్ మార్చుకొనలేనని ఇజ్రాయెల్ ఎందనీ వర్గాలవారు చెప్పారు.

#### ప్రతిబంధకం

ఇజ్రాయెల్‌కు అమెరికా అయుధాలు సరఫరా చేయడం మధ్య ప్రాచ్య సమస్య పరిష్కారానికి పెద్ద ప్రతిబంధకమని ఈజిప్టు విదేశాంగ మంత్రి అన్నారు.

#### గోల్డామీర్

వచ్చేనెల వాషింగ్టన్ వెళ్ళే సందర్భములో తాను కొత్త ప్రతిపాదనలతో వెళ్ళడం లేదని ఇజ్రాయెల్ ప్రధాని గోల్డామీర్ చెప్పారు.

గోల్డామీర్ మార్చి నెలలో ప్రెసిడెంట్ నిక్సన్‌తో చర్చలు జరపవలసి వున్నది.

## గుడివాడలో విద్యార్థి నాయకుని అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, ఫిబ్రవరి 9— నేటి తెల్లవారుజామున ప్రత్యేక ఆంధ్రోద్యమ విద్యార్థి నాయకుడు శ్రీ యార్లగడ్డి లక్ష్మీ ప్రసాద్‌ను అంతరంగిక భద్రతా చట్టం కింద ఇక్కడ అరెస్టు చేశారు. ఆయనను ముషీరాబాద్ జైలుకు తీసుకొని వెళ్ళారు.

# "ప్రధాని ప్రకటన ఆంధ్రులను సంతృప్తిపరచజాలదు"

## ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటుకు కేంద్రం సమ్మతించాలని

### విశాఖ పత్రికాగోష్ఠిలో శ్రీ తెన్నేటి, శ్రీ లచ్చన్నగార్ల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 9— ఆంధ్రరాష్ట్రం సమస్యపై ఆంధ్ర నాయకులతో చర్చలు జరపమన్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటన ఆంధ్రులను సంతృప్తిపరచజాలదని శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ తెన్నేటి విశ్వనాథం విన్న ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో చెప్పారు.

ఒకవైపున మరింతగా సైన్యాన్ని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంతో సహా అన్ని అంశాలను గురించి చర్చించగలమని ప్రధాని చేసిన ప్రకటనను విశ్వసించజాలమని వారు పేర్కొన్నారు.

ఆంధ్రలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని సంయుక్త కార్యాచరణ సంఘం అభిప్రాయపడుతున్నట్టు వారు పేర్కొన్నారు.

రాష్ట్ర విభజనకు ప్రధాని సూత్రప్రాయంగా అంగీకరించనివిషయంలో ప్రధానితో చర్చలు జరిపే సమస్యలేదని వారు అన్నారు.

ఉద్యమంలో మొత్తం ప్రజలు విసుగుచెందారా, హైదరాబాద్ ప్రభుత్వంలో ఏమి చేయడానికి ఎవరూ ముందు కొచ్చారని శ్రీ లచ్చన్న, శ్రీ విశ్వనాథంగార్లు చెప్పారు.

ఆంధ్రలో అత్యధిక సంఖ్యాకులు ఉద్యమాన్ని బలపరుస్తుండగా ఈ విషయాన్ని ప్రధాని గుర్తించకపోవడం దురదృష్టకరమని వారు అన్నారు.

నాయకుల అరెస్టులను వారు ఖండించారు. కోర్టు ఉత్తర్వులద్వారా విడుదలైన నాయకులు తిరిగి ఏ సభలోను ప్రసంగించినప్పటికి తిరిగి అరెస్టులు చేయడం జరుగుతున్నదని అయన అన్నారు.

1950లో శ్రీ ఎస్. కె. గోపాలన్ ను అరెస్టు చేసినప్పుడు అప్పటి ఉమ్మడి మద్రాసు ప్రభుత్వాన్ని న్యాయమూర్తులు మందలించారని. ప్రస్తుత అరెస్టులు ఆ ఉదంతాన్నిజ్ఞప్తికి తెస్తున్నదని శ్రీ తెన్నేటి, శ్రీ లచ్చన్నలు పేర్కొన్నారు.

శనివారంనాడు విరసన దినంగా పాటించగలమని వారు చెప్పారు. ఈ రోజున ప్రతి ఆంధ్రుడు ఆత్మశుద్ధికోసం ప్రార్థనలు జరపాలని వారుకోరారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన అనే పవిత్ర ఉద్యమంలో తాను చేడతున్నట్టు శనివారం ఉదయం ప్రతి ఆంధ్రుడు ప్రార్థనతో ప్రతిజ్ఞ చేయాలని వారుకోరారు.

ఆరోజు సాయంత్రం బహిరంగ సభలు జరిపి ప్రధానికి విరసనలు తెలియచేయాలని వారు కోరారు.

ఆంధ్రలో సి. ఆర్, పి. కార్యకలాపాలను దర్యాప్తు చేయడానికి ప్రత్యేకంగా విచారణ సంఘాన్ని నియమించాలని కూడా వారు కోరారు. ఇప్పుడు అలా జరగకపోతే భవిష్యత్తులో ఏర్పడే ప్రభుత్వం అట్టి చర్యకై కొనగలదని వారు చెప్పారు.

ఆంధ్ర వెలువల వున్న లెజిస్లేటర్లు ఆంధ్రుల కోర్కెలను ప్రతిబింబించడం లేదని వారు పేర్కొన్నారు.

#### బహిరంగ సభ

ఆంధ్ర సమస్యపై అఖిలపక్ష ఏర్పాటు వల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదని ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటుచేయగలమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని విన్న సాయంత్రం ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీ తెన్నేటి విశ్వనాథం స్పష్టం చేశారు.

సభకు శ్రీ బుర్రా సూర్యనారాయణ శాస్త్రి అధ్యక్షత వహించారు.

ఆ సభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ అఖిలపక్ష సభకు నాయకులు ఢిల్లీ వెడితే వారు అవమానంపాలు కాగలరని అన్నారు. స్వాతంత్ర్యోద్యమంకాలంలో అఖిలపక్ష సభకు వెళ్ళిన గాంధీజీ అవమానానికి గురిఅయిన విషయాన్ని ఆయన జ్ఞప్తికి తెచ్చారు.

ఒకవైపున చర్చలకు ఢిల్లీ రావలసిందిగా నాయకులకు ఆహ్వానిస్తూనే మరొకవైపున మరింతగా సైన్యాన్ని, కేంద్ర రిజర్వు పోలీసులను ఆంధ్రకు తరలిస్తున్న కేంద్రం ప్రభుత్వం ఔచిత్యాన్ని శ్రీ విశ్వనాథం ఆశ్చర్యం వెలిబుచ్చారు.

శ్రీ వి. వి. సుబ్బారెడ్డితో చర్చలకు తాను తర్కాలు వెళ్ళినట్టు ఒక వార్తా సంస్థ వంపినట్టు కొన్ని పత్రికలలో వార్తలు వచ్చినవని అవి పెడత్రోవ పట్టించేవిగా వున్నవని శ్రీ లచ్చన్న విమర్శించారు. పోలీసుల వైఖరిని అయన విమర్శించారు. వారు కూడా ఆందోళనలో చేరాలని అయన అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో దౌర్జన్య చర్యలు జరుగుతున్నట్టు ప్రకటించినందుకు శ్రీ సంజీవరెడ్డిని విమర్శిస్తూ అట్టి చర్యలకు ఎవరు పాల్పడుతున్నారో అయన కనుగొనాలని శ్రీ లచ్చన్న అన్నారు.

శ్రీ రమురామయ్య కేంద్ర మంత్రి వర్గంలో చేరడం విగ్గుచేటు చర్యగా అయన వర్ణించారు.

అయనకు ప్రజలు గుణపాఠం చెప్పగలరని శ్రీ లచ్చన్న అన్నారు.

సమైక్యరాష్ట్రాన్ని బలపరస్తున్న శ్రీ వి. బి. రాజును ఎందుకు సమర్థించలేదు అని ప్రశ్నించగా శ్రీ రాజు క్రమక్రమేణా తన వైఖరిని మార్చుకొంటున్నారని శ్రీ లచ్చన్న చెప్పారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పరిపాలనను స్తంభింపచేయవలసిందిగా శ్రీ లచ్చన్న కోరారు.

కార్యాలయాలకు వెడుతున్న అవసర్లకు గుణపాఠం చెప్పాలని శ్రీ లచ్చన్న కోరారు.

ఆలిండియా రేడియోను ఆల్ ఇండియా రేడియోగా అయన వర్ణించారు.

ఆంధ్రసేవకు చెందిన శ్రీ కె. హరనాథ్ మాట్లాడుతూ, కొన్ని సంస్థలు ఇచ్చిన వివరాలను గురించి. వాటిని ఎన్.జి.ఓ.లకు అందచేసిన వివరాలను సభలో తెలియచేశారు.

#### జిల్లా విద్యార్థి పరిషత్తు సమావేశం

అఖిలభారతీయ విద్యార్థి పరిషత్తు జిల్లా శాఖ విన్న ఇక్కడ శ్రీ ఎ. సింహాద్రిరావు అధ్యక్షతన సమావేశమై శ్రీ ఏం. వెంకయ్య నాయుడు, తదితర విద్యార్థినాయకుల అరెస్టులను ఖండించింది.

## పాక్ యుద్ధఖైదీల తరలింపు గురించి పరిశీలన

### తన లక్ష్యాలలో ఒకటని కర్ట్‌వాల్డీమ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9— పాకిస్తాన్ యుద్ధ ఖైదీల తరలింపు గురించి పరిశీలించడం ఒక పర్యటన లక్ష్యాలలో ఒకటని భద్రతామండలి సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్డీమ్ చెప్పినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం ఢిల్లీ, ఇస్లామాబాద్, ఢాకాలలో తాను జరిపే చర్చలు, యుద్ధ ఖైదీల తరలింపుతోపాటు ఉపఖండం సమస్యలు పరిష్కారానికి తోడ్పడగలవని తాను ఆశిస్తున్నట్టు అయన చెప్పారని పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

రావల్పిండిలో యుద్ధ ఖైదీల తరలింపుకు సంబంధించిన జాతీయ మంత్రివర్గ సమావేశంలో అయన ఈ ప్రకటన చేశారు.

యుద్ధ ఖైదీల కుటుంబాలకు చెందిన ప్రతినిధివర్గం వాల్డీమ్‌కు ఒక మెమొరాండం సమర్పించింది.

## ప్రపంచ ప్రజలందరికి శాంతి సౌభాగ్యాలు

### ఇదే ఇండియా లక్ష్యమని ఖట్మండూలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

ఖట్మండూ, ఫిబ్రవరి 9— ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకునే ఉద్దేశం ఇండియాకు లేదని. అయితే, అందరు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విన్న ఇక్కడ పునరుద్ఘాటించారు.

ఇక్కడ భారత సహకార బృందం సిబ్బంది కుటుంబాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఒక ప్రాంతంలో శాంతి భద్రతలు అప్రాంతంలోని దేశాలు పటిష్టత, సుస్థిరతపై ఆధారపడి వుంటాయని ఆమె అన్నారు.

తమ ఇరుగు పొరుగు దేశాలు బలహీనంగా వుండడం ఇండియాకు ఇష్టం లేదని అందుకే నేపాల్ బలమైన, సుస్థిరమైన దేశంగా వుండాలని భావిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

విదేశాలలోని భారతీయులు ఇండియా విధానంలోని ఈ ప్రాథమిక సత్యాన్ని మనసులో వుంచుకొనాలని ఆమె సూచించారు.

#### కీర్తినిధి బిస్తాతో చర్చలు

వివిధ అంతర్జాతీయ సమస్యలపై ఇండియా నేపాల్ దేశాలకు ఒకే రకమైన అభిప్రాయాలు వున్నాయని నేపాల్ ప్రధాని శ్రీ కీర్తినిధి బిస్తా చెప్పారు.

శ్రీమతి ఇందిరా గాంధితో గుంటనేపు చర్చలు జరిపిన తరువాత అయన ఈమాటలు చెప్పారు.

శ్రీ బిస్తా కార్యాలయంలో జరిగిన ఈ చర్చలలో నేపాల్ ఆర్థికాభివృద్ధికి భవిష్యత్తులో ఇండియా సహాయం అవకాశాలను గురించి, ఉభయ దేశాలకు సంబంధించిన ఇతర అంశాలను గురించి చర్చించారు.

#### రాజు బీరేంద్రతో చర్చలు

ప్రధాని శ్రీమతి ఇందిర నేపాల్ రాజు బీరేంద్రతో 50 నిమిషాలపేపు చర్చలు జరిపారు.

అనంతరం రాజభవనంలో శ్రీమతి గాంధికి విందు జరిగింది. ఈ విందుకు నేపాల్ ప్రధాని, విదేశాంగ మంత్రి, విదేశాంగ శాఖ కార్యదర్శి ప్రభృతులు ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేశారు.

బీరేంద్రతో శ్రీమతి గాంధి చర్చల వివరాలు ఏమీ తెలియలేదు.

#### పౌరసన్మానం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విన్న సాయంత్రం ఇక్కడ పౌరసన్మానం జరిగింది. సన్మానం అనంతరం ప్రసంగిస్తూ, ఇండియా-నేపాల్ దేశాల భవితవ్యం పరస్పరం ఆధారపడివున్నదని ఆమె అన్నారు.

ఇండియా ప్రజల స్నేహం, సుహృద్భావం నేపాల్ ప్రజలకు ఎల్లప్పుడు వుంటుందని ఆమె హామీ ఇచ్చారు.

పౌర సన్మానపత్రంలో శ్రీమతి గాంధికి జోహారు అర్పించారు.

శ్రీమతి గాంధిని 'ఒక ఆదర్శ మహిళా రత్న'గా వర్ణించారు.

విన్న నాయుంత్రం శ్రీమతి ఇందిర గౌరవార్థం భారత రాయబారి శ్రీ ఎల్. పి. సింగ్ విందు జరిపారు.

శ్రీ కీర్తినిధి బిస్తా గౌరవార్థం శ్రీమతి గాంధి విన్న మధ్యాహ్నం విందుచేశారు.

## అదనపు లెవీల రద్దు

### కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9— బంగ్లాదేశ్ శరణార్థుల మూలంగా ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను తట్టుకోవడానికి 1971 అక్టోబరు నెలలో బాహ్యాళికంగా విధించిన ప్రత్యేక పన్నులను 1973 ఏప్రిల్ మొదటి తేదీనుంచి కేంద్రం ఉపసంహరించుకోనున్నట్టు తెలుస్తున్నది.

ఈ పన్నులు 1972-73 వరకు కొనసాగుతాయని ఆర్థిక శాఖ మంత్రి గత ఎడాది పార్లమెంటులో చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ రాష్ట్రాలలో విధించిన ఈ ప్రత్యేక పన్నులను ఎప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఉపసంహరించుకోవచ్చని కేంద్రం చెప్పినట్టు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం పోస్టల్ వస్తువులు, రైల్వే చార్జీలు, దేశంలో విమాన ప్రయాణాలు, పత్రికలపై రెండు పైసల ఎక్సైజు లెవీని రద్దుచేస్తూ ఆర్డినెన్సుద్వారాను, తర్వాత పార్లమెంటు చట్టంద్వారాను ప్రకటించింది.

ప్రత్యేక పన్నుల ఉపసంహరణ వల్ల ఆదాయానికి వచ్చే నష్టాన్ని ప్రభుత్వం ఇతర మార్గాలద్వారా పూరిస్తుంది. ఈ వివరాలను ఈనెల 28న సమర్పించే పార్లమెంటు బడ్జెట్‌లో తెలియజేస్తారు.

తొలి అంతరాల ప్రకటనం కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సంవత్సరంలో 70 కోట్ల అదనపు ఆదాయం పెంపొందించవలసి వుంది.

రాష్ట్ర ప్రభుత్వాలు లెవీలద్వారాపొందిన ఆదాయాన్ని కేంద్రం ఖర్చు నిమిత్తం అందజేస్తుందేవారు.

## ప్రత్యేకాంధ్రకోసం అన్ని వర్గాల సమష్టి కృషి

### ఎన్.జి.ఓ.ల సంఘం కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 9— ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న అన్ని వర్గాలవారు, అన్ని సంఘాలవారు సమష్టిగా గాని, పన్నిహిత సమన్వయ దృష్టితోగాని కలిసి పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం వారు విజ్ఞప్తి చేశారు.

సంఘం కార్యవర్గ సమావేశం ఇటీవల సర్వారావుపేటలో జరిగింది. అందరు కలిసి పనిచేయడంవల్ల ఉద్యమాన్ని ఒకలక్ష్యంతో నడిపించడానికి ఒక విజయమార్గాన్ని రూపొందించడానికి కూడా వీలవుతుందని వివరించారు.

ఉద్యోగులతో సంప్రతించకుండా చేసిన ఎట్టి నిర్ణయమైనా వారు కట్టుబడి వుండరని పేర్కొన్నారు. ఈవిషయం అందరికి తెలుపడానికి సంఘం అధ్యక్షునికి అధికారమిచ్చారు.

రెండు నెలల ఆంధ్ర ఉద్యోగుల సమ్మెమంచి ఫలితాలను ఇచ్చింది. ప్రత్యేకాంధ్రకోసం ఎట్టి త్యాగాలకయినా సిద్ధం కావాలన్న వైఖరికి ప్రజలు వచ్చారని కార్యవర్గం అభిప్రాయపడింది.

సమ్మెను జయప్రదంచేసినందుకు కార్యవర్గం సభ్యులను అభినందించింది. రాష్ట్ర విభజనకు కేంద్రం అంగీకరించేవరకు సమ్మె కొనసాగించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో పాలన యంత్రాంగాన్ని స్తంభింపచేయడంలో తోడ్పడాలని మాచిరాజు.

ఉద్యమ నాయకులలో కొందరు పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నందుకు కార్యవర్గం విచారం వెలిబుచ్చింది. ప్రత్యేకాంధ్ర ఉద్యమం ఏదో ఒక రాజకీయ పార్టీ స్వప్రయోజనానికి ఉపయోగపడే చర్యలను ప్రతిఘటించాలని కోరారు.

సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లకు సహాయము అనేది ప్రజల సాధనకు ఉపయోగపడే ఒక వినూత్నంగా తయారైందని, కొన్ని సందర్భాలలో సహాయం పేరుతో పనులు చేసిన సొమ్ము దుర్వినియోగం చేయడం కూడా జరిగిందని కార్యవర్గం విమర్శించింది.

సహాయనిధి పనులకోసం జిల్లా కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలలో ఉద్యోగులకు ప్రాతినిధ్యం వుండాలని కార్యవర్గం కేంద్ర, కాంగ్రెస్ కార్యాచరణ సంఘాలకు సూచించింది.

సహాయ నిధిని ఉద్యోగులకు అడ్వాన్సుగా మాత్రమే ఎందాలని, ఎట్టి పరిస్థితిలోను ఉచితంగా సహాయం జరగరాదని కార్యవర్గం తమ శాఖలకు సూచించింది.

లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చి, మరొక లక్షఋణం ఇవ్వడానికి హామీనిచ్చిన పిలిం పరిశ్రమవారికి కృతజ్ఞత తెలిపారు.

పిలిం పరిశ్రమ చేసిన సహాయాన్ని ఋణంగా అంగీకరించిందని సాధారణ పరిస్థితులు ఏర్పడిన తరువాత ఎన్. జి. ఓ. లు తిరిగి చెల్లిస్తారని. దాంతో ఎన్. జి. ఓ. ల వంశీమానికి ఒక్కటన్నట్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని కార్యవర్గం వివరించింది. ఈ ట్రస్టుకి పిలిం పరిశ్రమ ప్రతినిధి ఒకరు సభ్యుడుగా వుంటారు.

శ్రీ టి. వి రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి వందమంది ప్రతినిధులు హాజరయారు.

ఉద్యమాన్ని శాంతియుతంగా, అహింసా మార్గంలో నిర్వహించాలని కార్యవర్గం సూచించింది.

సెక్రు. యువ సంఘాలను ఏర్పాటు చేయడానికి బదులు. మొత్తం కలసి ఒకే సంఘంగా ఏర్పడితే మంచిదని పేర్కొన్నారు.

## రేపే ఆర్. టి. సి. సిబ్బంది ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 9— ఈ నెల 11 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఆర్.టి.సి. ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యాన విజయవాడ బస్సుస్టాండు నుంచి ఊరేగింపు బయలుదేరుతుందని. ఊరేగింపులో ఆంధ్ర ప్రాంతంలోని మూవర్ వైజరు, ఆఫీసు సిబ్బంది, కార్మికులు మహిళలతో సహా ఉద్యోగులందరు పాల్గొన వలెనని డిప్యూటీ కన్వీనరు శ్రీ డి. సుదర్శనరావు విజ్ఞప్తి చేశారు.

## పాలప్రాజెక్టు ఉద్యోగుల సమ్మె 28 వరకు పొడిగింపు

విజయవాడ, ఫిబ్రవరి 9— పాలప్రాజెక్టు ఉద్యోగుల నారత్యసంఘం సంయుక్త కార్యాచరణ మండలి విన్న ఇక్కడ సమావేశమై ప్రత్యేకాంధ్రను కోరుతూ నెలరోజులుగా జరుపుతున్న తమ సమ్మెను ఫిబ్రవరి ఏడునుంచి 28 వ తేదీవరకు పొడిగించడానికి నిశ్చయించింది.

## దినవాక్యం

### "టీచర్ల సమ్మెను విఫలం చేయడానికి యత్నించవద్దు"

రాష్ట్ర విద్యాసంస్థలలో భాగంగా ఉపాధ్యాయులు సమ్మె చేయడానికి నిర్ణయించినప్పటికి ప్రభుత్వం ఉపాధ్యాయులను సమ్మెలో పాల్గొనకుండా చేయడానికి ఎన్నటికన్నుడు విద్యాసంస్థలకు సెలవులను ప్రకటిస్తుండడం శోచనీయం.

ఉద్యమంలో పెక్కుమంది అధ్యాపకులు, ఉపాధ్యాయులు గ్రామాలలో, పట్టణాలలో స్థానిక కార్యాచరణ సమితి కార్యక్రమాలలో తమ పాత్రను నిర్వహిస్తూ ఉద్యమానికి చేయూత నిస్తున్నారు."

ఆంధ్ర టీచర్స్ యాక్షన్ కమిటీ పాలకుల సంఘం నిర్ణయానుసారం జిల్లాలలో ఉపాధ్యాయులు 13వ తేదీనుంచి నిరవధికమైన సమ్మెలో పాల్గొనవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ సర్వాయమైనా జిల్లా కలెక్టర్లు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించకుండా. ఉపాధ్యాయుల సమ్మెను విఫలం చేయడానికి ప్రయత్నించబోరని విశ్వసిస్తున్నాము.

టి. అప్పారావర్మ,
తుర్లపాటి పూర్ణచంద్రరావు,
కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డు, గన్నవరం

### "ఎన్.జి.ఓ.లకు అందని ఆర్థిక సహాయం"

ఇటీవల ఏ పత్రికలో చూసినా ఎన్. జి. ఓ. లకు సహాయం అనే ప్రకటనల కింద అనేక సంస్థలవారు ధాన్యం రూపంలోను, డబ్బు రూపంలోను సహాయాన్ని అందజేస్తున్నట్టు కనిపిస్తున్నది.

ప్రత్యేకాంధ్రోద్యమానికి పట్టుకొమ్మలైన ఎన్.జి.ఓ. సోదరులు ఇప్పటికి మూడునెలలుగా ఉద్యమాన్ని సాగిస్తూ, రెండున్నర నెలలనుంచి సమ్మెచేస్తూ జీతాలను త్యజించి, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. వారి తోడ్పాటుకు సహృదయంతో వాగ్దానమైనంత సహాయాన్ని అందజేస్తున్న సంస్థలు, వ్యక్తులు అభినందనీయులు.

కాని, నేటివరకు విజయవాడలోని ఎన్. జి. ఓ. లకు ఈ సహాయాలను పంపించిన ఒక్క గింజయినా, ఒక్క పైసా అయినా అందకపోవడం ఆశ్చర్యంగా వున్నది. మరి పత్రికలలో ప్రకటించే ఈ సహాయాలు ఎవరికి చెందుతున్నట్టు? ఎవరికి అందుతున్నట్టు?

నాకు తెలిసిన కొందరు ఎన్. జి. ఓ. మిత్రులు ఇప్పటికే నగలు, వస్తువులు, పైకిళ్ళతో సహా తాకట్టు పెట్టుకుని కాలాన్ని గడుపుకొంటున్నారు. వ్యక్తులుగా వారు ఎవరిని సహాయం కోరినట్టు లేదు.

దయచేసి, ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితివారు, పట్టణ కార్యాచరణ సమితి వారు ఈ కార్యక్రమంలో తగు శ్రద్ధ తీసికొని, ఆంధ్రోద్యమానికి ఎంతో ఎట్టివలసు ఏర్పడుతున్న ఎన్. జి ఓ. సోదరులు నిరసించకుండా ఎప్పటికప్పుడు లభ్యమైన సహాయాన్ని వెనువెంటనే అందచేయడానికి తగు ఏర్పాట్లు కావించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

కోపెల ఆశీర్వాదం,
పెజ్జోపేట, విజయవాడ-2.

## రాశిఫలం

10-2-1973 శనివారం

శ్రీ వికారి మాఘ శుద్ధ పంచమి, అష్టమి శనివారం. భరణి నక్షత్రం. రాత్రి పంచమి. సూర్యోపాసన దినం.

మేషం: డబ్బుకు లోటు ఉండదు. కాని, దానిని ఆ డబ్బును అవసరమయిన పనులకు కాకుండా, చిల్లర మల్లర ఎమలకు ఖర్చు చేస్తారు. వ్యవహార రంగంలో చిక్కులు తొంగుతవి.

వృషభం: ఆరోగ్యం సంతృప్తికరంగా వుండదు. సాటివారితో తగాదాలు వస్తవి. ముఖ్యాలు, వగల రాళ్ళు మొదలైనవి కొంటారు. ఉద్యోగంలో పొరపాట్లు చేస్తారు.

మిథునం: స్వజనంతో విరోధాలు వస్తవి. ఆరోగ్యలమ నమ్మి మోసపోతారు. దోషము అని తెలిసివుండిన్నీ అసత్యాలు మాట్లాడవలసి వస్తుంది. డబ్బుచిక్కు లెక్కువ.

కర్కాటకం: లౌకిక వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. తీయని మాటలతో కార్యసాధన చేస్తారు. ఉద్యోగంలో, వ్యాపారంలో మంచిపేర్పు కనపడుతాయి.

సింహం: కొంతమంది మీఆలోచనలు, సలహాలు తీసుకొంటారు. మీ మాటను పైకిరానివ్వరు. జాగ్రత్తగా మెలగండి. ఈ రోజు. డబ్బు చిక్కు లెక్కువ. ధర్మకార్యాలు చేస్తారు.

కన్య: వృత్తిలో బద్ధిలం పనిచేయడు తొందరపడ్డు. నిద్రాసక్తి, నగలు మొదలైనవాటికి చిక్కు రాకుండా మెలగండి. ఆందోళన కలిగించిన ఆదాయం వస్తుంది.

తుల: వృత్తిలో ఎదురుచూడని చిక్కులు వస్తవి. ఆలో

# "ఆంధ్రసోడాలనిషేధం సైనికులకే అవమానం"

## వాటిమీద బతికే పేదల పొట్ట కొడుతున్నారని ఎం.ఎల్.ఎ. విమర్శ

గుంటూరు, ఫిబ్రవరి 9— ఆంధ్ర మహాసభ అధ్యక్షులు, శాసనసభ్యుడు, శ్రీ విశ్వంభర వెంకటరత్నం ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఆంధ్ర ప్రాంతంలోని సోడా వ్యాపారం నిషేధించడం నియ్యం మిల్లులకు నీళ్ళు వేయడం, కాల్లు, బస్సులు, లారీల యజమానులను భయపెట్టడం లాంటివి ప్రభుత్వం శాంతి భద్రతలదృష్ట్యా గాకుండా రాజకీయ దురుద్దేశంతో చేస్తున్నారు. శాంతి భద్రతలను కాపాడడానికిమాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు పర్యటన తీసుకోవాలిగాని, ఉద్యమానికి వ్యతిరేకంగా రాజకీయంగా అణచడానికి ప్రయత్నం చేయడం గర్హనీయం.

సాయుధులైన సైనికులకు సోడాలవల్ల ప్రమాదం జరుగుతున్నది అని చెప్పడం మన సైనికులను అవమానపరచడమే. సోడాలు ఆయుధాలుగా వుపయోగించేవారిని అదుపుచేయవచ్చును. కానీ విద్యుజ్జీవితం వాటిమీద గడుపుకొనే వీరివారిపై నిషేధం అమలుచేయడం అమానుషం. సైనిక రక్షణపేరుతో వీరల పొట్టలు కొట్టడం ఈనాటి సామ్యవాద ప్రభుత్వం నిజ్యరూపం. స్వాధీనం చేసుకొంటున్న సీసాలకు, సీలండర్లకు రసీదులుకూడా ఇవ్వడంలేదు. ఈనాడు పోలీసువారికున్న నైతికస్థాయి తెలిసినవాడెవడుకూడ అసీసాలు భద్రంగా తిరిగి తిసామికి చేరతాయంటే నమ్మడు.

సామాన్య ప్రజానీకం ఉద్యమంలో అసంఖ్యాకంగా పాల్గొంటున్నందువలన ఏదో మివతో వివిధ వర్గాల జీవనం మీద దెబ్బ తీసి ఉద్యమాన్ని అణచివేయాలన్న దురుద్దేశంతో ప్రభుత్వం తీసుకొనే రాజకీయ దమన చర్యలలో ఇది ఒక భాగం మాత్రమే. సైనిక పాలనలో జరుగవలసిన ఈ అమానుష చర్యలు ప్రజాస్వామ్యంలో జరగకూడదు. ఇది గెజిటెడ్ అధికారుల వ్యవహారాలలో అనవసర జోక్యమేనని అయన అన్నారు.

## జంటనగరాలపౌరులకు గడ్డురోజులు

### మంచినీరు కూడా దొరకని పరిస్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 9— 16 అడుగుల జనాభా కలిగిన జంటనగరాలలో మంచినీరు, కిరోసిన్, విద్యుచ్ఛక్తి, పాలు దొరకని పరిస్థితి ఏర్పడింది. నగరంలో విద్యుచ్ఛక్తి సరఫరా కూడా నిలిచిపోవడంతో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల పౌరులు కనీసనీళ్ళు ఎడుగని ఇబ్బందులకు లోనవుతున్నారు.

జంట నగరాల పౌరులు ఓరిమికి ఇది పరీక్ష సమయంగా రూపొందింది. హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలనుంచి ఒక రైలు కూడా బయలుదేరడంలేదు. బస్సులు, విమానాల రాకపోకలు నిలిచిపోయాయి.

ఇక్కడి తపాలా కార్యాలయాలలో మనియార్డర్లుగాని, రిజిస్టర్డు ఉత్తరాలుగాని, ఇన్యూరెన్సు పాలసీలుగాని తీసుకోవడంలేదు. ఇంకా మరింత గడ్డుకాలం ముంచుకురాబోతదని భావించబడుచున్నది. ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఆందోళన కొనసాగిస్తున్న ఉద్యమకారులు తమ ప్రాంతం నుంచి జంటనగరాలకు నిత్యం, పాలు మొదలైనవి సరఫరా కాకుండా వాటిని నిరోధించారు.

జంటనగరాలలో నిత్యావసర కిలో రెండు రూపాయల వంతున అమ్ముతున్నారు. ఇక్కడి చౌక దుకాణాలలో నిత్యం నిల్వలు లేవన్న బోర్డులను ప్రదర్శనకు వుంచారు. వంటకు ఉపయోగించే గ్యాస్ కూడా కొరత ఏర్పడింది. హైదరాబాద్ మిల్క్ ప్రాజెక్టు నుంచి పాలు సరఫరా కావడంలేదు. పాల పొడితో తయారైన పాలను మాత్రం ఇక్కడ సరఫరా చేస్తున్నారు.

జంటనగరాల పౌరులవల్ల ప్రకృతి కూడ కినుక వహించినట్టు కనబడుతున్నది. దీనికి వర్షాల కొరత ఏర్పడడంతో ప్రధాన కారణం. ఇక్కడ నున్న మొన్నటివరకు 600 మెగావాట్ల మేరకు విద్యుచ్ఛక్తి సరఫరా అయ్యేది. ఇప్పుడు 200 మెగావాట్ల మేరకు విద్యుత్తు సరఫరా చేయడం జరుగుతున్నవి. రాష్ట్రంలో జనరేట్లు దెబ్బతిన్నకారణాన ఈ పరిస్థితి ఏర్పడింది.

నగర మునిసిపల్ అధికారులు మంచి నీటి సరఫరాను రోజుకు రెండు గంటల మేరకు పరిమితంచేశారు. ఈ ఏర్పాట్లు జూనాకాలం వచ్చేవరకు కొనసాగే సూచనలు కనబడుతున్నాయి.

## ఆంధ్రరాష్ట్ర నిర్మాణం ఆవశ్యకత

### గుడివాడ మహిళా సభలో వక్తల వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, ఫిబ్రవరి 9— కృష్ణా జిల్లా స్థాయిలో గుడివాడ మహిళామండలి వారి ఆధ్వర్యాన స్థానిక పొట్టి శ్రీరాములు పార కాం ఆవరణలో గుడివాడ పురప్రజలు కని, విని ఎరుగనిరీతిలో మొన్న బ్రహ్మాండమైన మహిళాసభ జరిగినది.

శ్రీమతి ఎ. రాజరాజేశ్వరి సభకు అధ్యక్షత వహించారు. శ్రీమతి ఎస్. మనోరమాదేవి వక్తలను పరిచయం చేశారు. శ్రీమతి వి. పరోజిని పాటలు పాడారు.

శ్రీమతి సుశీలామహంతి ఇది ఆంధ్రుల దాపుడుతనుల సమస్య అని, ప్రతి ఒక్క ఆంధ్ర మహిళా ఉద్యమంలో ముందడుగు వేయవలెనని చెప్పారు.

శ్రీమతి లలితచంద్రహాస విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడవలెనని, ఎన్.జి.ఓ.లకు సహాయం చేయవలెనని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పరిపాలనం మన దేశంలో ప్రశాంతంగా చిన్న చిన్న రాష్ట్రాలు వుండడంలో తప్పు లేదని అమె చెప్పారు.

శ్రీ పి. లీలావతి ఆంధ్రలోని ఇటీవలి కొత్త మంత్రుల పరిస్థితి వివరిస్తూ బొమ్మల కొట్టువలేని బొమ్మలను కనీసం పదిరోజులయినా వుంచుతాం కాని కొత్త మంత్రులు అమేరకు కూడా నిలవలేకపోయారన్నారు.

శ్రీమతి జూపూడి హేమవతి మాట్లాడుతూ ఆంధ్రోద్యమం కొత్తమలుపు తిరుగుతున్నదని. ఇటువంటి సమయంలో ఇంకా ఉద్యమాన్ని పెంచి రాష్ట్రం వచ్చేవరకు శాంతియుత పద్ధతులలో నడవవలెనని విజ్ఞప్తి చేశారు.

సభలో శ్రీమతులు వి. కోటేశ్వరమ్మ, ఎస్. మల్లికాంబ, సి. హేమవతి, పి. లక్ష్మీదాయమ్మ మొదలయిన వక్తలందరూ ఆంధ్ర రాష్ట్రాన్ని తక్షణమే ఏర్పరచవలెనని, లేకపోతే తీవ్రమైన పరిణామాలు తప్పవని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

శ్రీమతి లలితాజగదీశ్వర్ వందన సమర్పణతో సభ ముగిసినది.

### కలవపూడిలో సభ

గుడివాడ, ఫిబ్రవరి 9— కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కలవపూడిలో యువజన సంఘంవారి ఆధ్వర్యాన మొన్న పెద్ద బహిరంగసభ జరిగినది. సభకు శ్రీ కానూరి శేషుబాబు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు తుమ్మల చౌదరి, పేర్ని కృష్ణమూర్తి, ఎం. ఎల్. ఎ. కరారి సత్యన్నారాయణరావు, కుమారి జె. డి. ఎస్. మణి మున్నగువారు ఉపన్యసించారు.

రామవాపురం, రెడ్డిపూడి, కలవపూడి యువజన సంఘంవారు "ఆంధ్ర విద్యార్థి సేన" ద్వారా ఎస్.జి.ఇ.ఓలకు రు. 1,116 లను విరాళంగా ఎన్.జి.ఓల నాయకులు శ్రీ సుబ్బారెడ్డికి అందచేశారు.

శ్రీ దొప్పన శేషగిరిరావు వందన సమర్పణం చేశారు.



ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్నికోరుతూ అనకాపల్లిలో మహిళలు జరిపిన బ్రహ్మాండమైన ఊరేగింపు

## "గెజిటెడ్ అధికారులు అందరూ ఉద్యమంలో చేరాలి"

### సంఘం కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 9— ఇంతవరకు ఆంధ్రోద్యమంలో చేరని గెజిటెడ్ అధికారులు ఇప్పటికైనా చేరాలని ఆంధ్ర గెజిటెడ్ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. నెమలల్లప్ప విజ్ఞప్తిచేశారు.

గెజిటెడ్ సర్వీసుల చరిత్రలో మొదటి సారిగా విధులకు గైర్‌హాజరవుతున్న గెజిటెడ్ అధికారుల ఉద్యమం విజయవంతమయిందని. అయితే కొన్ని జిల్లాలలో రెవిన్యూ శాఖ అధికారులు, రాజధానిలోని ఆంధ్ర అధికారులు కొందరు ఉద్యమంలో చేరలేదని అయన అన్నారు.

పనిలో చేరాలని కొందరు జిల్లా కలెక్టర్లు అధికారులను బెదిరిస్తున్నట్లు తెలుస్తున్నదని. ఇది గెజిటెడ్ అధికారుల వ్యవహారాలలో అనవసర జోక్యమేనని అయన అన్నారు.

## గన్నవరంలో సమైక్యతావాదుల సభ భగ్నం

### ఆంధ్రోద్యమకారుల ప్రతిఘటన ఫలితంగా: మూడు గంటలసేపు ఉద్రిక్త పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, ఫిబ్రవరి 8— కృష్ణా జిల్లా గన్నవరంలో ఒక కాటాకుల చావిడిలో కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశం జరుపుకొనుటకై స్థానిక శ్రీ వెంకటేశ్వర థియేటర్ పైనుండి సుమారు 300 మంది స్త్రీలు, పురుషులు సమైక్యతా వినాదాలతో ఊరేగింపుతో సమావేశ ప్రదేశానికి నేటి మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు చేరారు. శ్రీ దారపు నాగభూషణం కూడా సమావేశానికి వచ్చారు. పురుషుల చేతులలో కర్రలుగూడా కన్పించాయి. తరువాత కొంతసేపటికి జై ఆంధ్ర నినాదాలతో సుమారు రెండువందల మంది చేతి కర్రలతో పురవీధులలో పూరేగింపుతో సి. పి. ఐ. సమావేశ ప్రదేశంవద్దకు వెళ్ళి వెంచిపోయారు:

ఈ ప్రదేశంలో సుమారు అరగంటకు పైగా ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు జై ఆంధ్ర నినాదాలిస్తూ అక్కడే వున్నారు. ఈ సమయంలో ఉద్యమకారుల చేతులలో కర్రలు కన్పించాయి. సమైక్యవాదుల వద్ద కర్రలు, బరిసెలు కన్పించాయి.

ఈ సమయంలోనే ఉద్యమకారుల సంఖ్య మూడింతలు పెరిగింది. సి. పి. ఐ. సమావేశం జరుగలేదు.

తదుపరి రాష్ట్ర రువ్వకం ప్రారంభమైనది. ఇరువర్గాల మధ్య ఈ రాళ్ళ రువ్వింపు పోను పోను ఉధృతరూపం దాల్చింది.

ఇరువర్గాలలో మొత్తం సుమారు 10 మంది స్వల్పంగా గాయపడ్డారు.

సమావేశానికి విచ్ఛేదించుకున్న పాకపూరిగా దగ్ధమైనది. మరొక ఇంటికి నిప్పు అంటుకొనగానే ప్రజలు ఆ ఇంటిని రక్షించగలిగారు.

పాకకు నిప్పంటుకొనగానే రూరల్ డి. ఎస్. పి. శ్రీ కె. సి. హెచ్. వెంకటరెడ్డి స్థానిక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. ప్రతాప్, స్థానిక పోలీసులు యీ ప్రదేశానికి హుటా హుటినవచ్చారు.

డి. ఎస్. పి. శ్రీ వెంకటరెడ్డి మిక్కిలి ఓర్పుతో, చాకచక్యంతో ఇరువర్గాలను వంచి వేశారు.

## హైదరాబాద్‌లోని ఆంధ్ర లెజిస్లేటర్ల పట్ల సంఘబహిష్కరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 8— హైదరాబాద్‌లోవుండిపోయిన ఆంధ్ర లెజిస్లేటర్లు, ఆంధ్ర ఎం. పిలు ఆంధ్రోద్యమం సందర్భంగా తమ తమ నియోజకవర్గాలకు చేరకొనపోయినట్లయితే, స్థానికంగా సంఘ బహిష్కరణను ఎదుర్కొనవలసి వస్తుంది అని నగర తెలంగాణా ప్రజా సమితి హెచ్చరించినట్లు యు.ఎన్.ఐ. విలేకరి తెలుపుతున్నారు.

## పశువుల ఆసుపత్రి దగ్ధం

### గుడివాడలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, ఫిబ్రవరి 8— నేటి తెల్లవారుజామున సుమారు 5 గంటలకు పాత గుడివాడలోని ఎనుపుల ఆస్పత్రిలోని రికార్డులను పర్నిచర్, రిఫ్రిజిరేటరు పైన పెట్రోలు పోసి ఎవరో తగులబెట్టారు. రికార్డులు పర్నిచర్ పూర్తిగా తగులబడిపోయాయి.

తరువాత అగ్నిమాపకదళం వారు వచ్చి మంటలను ఆర్పారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవాడలో విద్యార్థులచే నల్లజండాల ప్రదర్శన

### శ్రీ శరణ్ రాకకు నిరసనగా

విజయవాడ, ఫిబ్రవరి 9— విజయవాడ ఎస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు చైర్మన్ శ్రీ ఎస్.ఆర్. మోహన్‌కుమార్ నాయకత్వాన, గవర్నర్ ప్రత్యేక సలహాదారు శ్రీ శరణ్ సంప్రదింపులకై వచ్చిన సందర్భములో స్టేట్ గెస్ట్ హౌస్ వద్ద పికెటింగ్ జరిపి నల్లజండాల ప్రదర్శన జరిపారు. "శరణ్ గోబాక్", "శరణ్‌తో మంతనాలు సమాధికి పునాదులు" "ప్రత్యేక రాష్ట్రం తప్ప రాజీ లేదాలులేవు" అని నినాదాలుచేశారు. ఎవరి లోను సంప్రదింపులు జరుపకుండానే శ్రీశరణ్ వందలాది సైనికుల బందోబస్తీతో వెళ్ళిపోయారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహించిపోవడాన్ని అవరాగా తీసుకుని సంఘ విద్రోహ శక్తులు జూదరులు పట్టణములో ఆరంభించిన మోసపూరితమైన జూదకాండను మావవరమునుండి రైల్వేస్టేషన్‌వరకూ ఫుట్‌పాత్‌లపై ఉన్న జూద కేంద్రములను విద్యార్థులు మూయించి సాధుగ్రిని స్వాధీనపరచుకుని, జూదకార్యక్రమంలో తిరిగి పాల్గొన్నకరిన శిక్షకు గురి అగుదురని హెచ్చరించారు.

శాంతియుతంగా ఉద్యమం జరుపుతూ, రైల్వే ఉద్యోగులను పికెటింగ్ చేస్తున్నవారిపై రైల్వేస్టేషనువద్ద సి. ఆర్. పి. అమానుషంగా జరిపిన లాఠీచార్జీని శ్రీ మోహన్ కుమార్ తీవ్రంగా ఖండించారు.

## నెల్లూరులో ప్రదర్శకులచే పోలీసుకాన్‌స్టేబుల్ పెరాన్

### శ్రీ వై.సి. రంగారెడ్డితో సహా పలువురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 9— ప్రత్యేకాంధ్రోద్యమంలో చేరవలసిందిగా కోరుతూ నెల్లూరు సంఘర్ష సమితి శ్రీ వై. సి. రంగారెడ్డి అధ్యక్షతలో నేడు పట్టణంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌వద్ద పోలీసును ఘెరావ్ చేశారు.

ఈ సందర్భంగా శ్రీయుతులు వై. సి. రంగారెడ్డి, ఆర్. రామసుబ్బరాజు, వి. నారాయణస్వామి, పి. వెంకటనారాయణ, జి. సుబ్బారాయుడు, ఎం. సుబ్బారాయుడు, ఎ. పోలయ్య, ఆర్. రాఘవరాజు, ఎం. సుబ్బరాజు, పి. హెచ్. చెన్నకేశవులు అరెస్టయ్యారు.

పట్టణంలోని పేవాసంస్థలు, నర్సులు, బాలురు, ఇతర వర్గాల తరగతి వైద్యోద్యోగులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కలరా రోగులకు చికిత్స చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకురావడానికి అంగీకరించారని జిల్లా కలెక్టరు నేడు పత్రికల వారికి తెలియజేశారు.

కలరా రోగులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని, ముందు జాగ్రత్త చర్యలు విమితం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి తెలియజేయవలసిందిగాను కలెక్టరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోగులను ఆసుపత్రికి తీసుకువెళ్ళేందుకు రెండు వాహనాలను కూడా వైద్యాధికారులు ఇచ్చారు.

### హృద్రోగంతో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు మృతి

పొదలకూరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. సుబ్బారావు నేడు గుండెపోటులో మరణించారు.

### పట్టణంలో 69 రిలే నిరాహార దీక్షా శిబిరాలు

నెల్లూరు పట్టణంలో 69 రోజుల రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. రోజూ ఈశిబిరాలలో 350 మంది పాల్గొంటున్నారు.

### శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి

రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిపై శ్రీ గిరి వైఖరి, విశాఖ కల్లోలమైన దని ప్రముఖ కాంగ్రెసువాది, మాజీ కొనసీమ పట్టులు శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్య రాష్ట్రపతికి పంపిన టెలిగ్రాంలో పేర్కొన్నారు.

దేశాన్ని విప్లవంనుంచి, విచ్ఛిత్తినుంచి కాపాడాలని ఆయన శ్రీ గిరికి విజ్ఞప్తి చేశారు.

### బందరులో వర్షం

మచిలీపట్నం, ఫిబ్రవరి 9— బందరులో నిన్న అకాల వర్షం కురిసింది.

నిన్న ఉదయం నుంచి అకాశం గాఢంగా మేఘావృతమై వుంది.

కాకినాడలోని శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది, కార్మికులు ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ జరిపిన బ్రహ్మాండమైన ఊరేగింపు

## వినియోగం పై పన్ను

### జీవనప్రమాణాలలో తారతమ్యం తగ్గించడానికి ప్రవేశపెట్టాలని జనసంఘం అధ్యక్షుని సూచన

కాన్పూర్, ఫిబ్రవరి 9— సంపన్న, పేద వర్గాల జీవన ప్రమాణాల మధ్యగల తారతమ్యాన్ని తగ్గించడానికి, పొదుపును ప్రోత్సహించడానికి "ప్రత్యక్ష వినియోగం పన్ను" ప్రవేశపెట్టాలని భారతీయ జనసంఘ్ కొత్త అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వాని సూచించారు.

జనసంఘ్ 18 వ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ దేశంలో ఆర్థిక పరిస్థితిపట్ల తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు.

జాతీయ ఆదాయం అభివృద్ధి రేటు 1970-71లో 4.7 శాతంవుండగా, 1971-72 నాటికి 1.5 శాతానికి తగ్గినదని అయన అన్నారు. వర్తమాన సంవత్సరంలో అది మరింత తగ్గవచ్చునని అయన చెప్పారు.

ధరలు నానాటికి పెరుగుతున్నవని, విద్యోగుల సంఖ్య నాల్గు కోట్లకు చేరిందని శ్రీ అద్వాని విమర్శించారు.

రాజకీయ కాలం మరింత గడ్డుగా వుండగలదని అయన చెప్పారు. ఆహార ధాన్యాలు, ఎరువులు, బొగ్గు, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తగ్గుదల ప్రభావం వచ్చే ఏడాది బాగా కనబడుతుందని అయన అన్నారు.

ఒక అంచనా ప్రకారం ఆహారధాన్యాల ధరలు 1973 అక్టోబర్ నాటికి మరి 16 శాతం పెరగగలవని శ్రీ అద్వాని వివరించారు.

ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత అధ్వాన్న స్థితికి రావడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని జనసంఘ్ అధ్యక్షుడు అన్నారు.

అయిదవ ప్రణాళిక విధాన పత్రంలో విదేశీ సహాయాన్ని తగ్గించడానికి ఎట్టి సూచన చేయలేదని అయన అన్నారు. అయిదవ ప్రణాళికకు 3200 కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం అవసరం కాగలదని పేర్కొన్నారని శ్రీ అద్వాని చెప్పారు.

కార్లు, స్కూటర్లకు బుకింగులు ఇవ్వడానికి అయిదవ ప్రణాళికలో 280 కోట్లు ఇవ్వాలని సంకల్పించగా, రవాణా బస్సులకు ఇందువిమితం 250 కోట్లు మాత్రమే కేటాయించారని జనసంఘ్ అధ్యక్షుడు విమర్శించారు.

ప్రత్యక్ష వినియోగం పన్ను విధించాలని అయన సూచించారు. నెలకు 2500 రూపాయలకుమించి ఖర్చుచేస్తే కుటుంబంపై పన్ను విధించాలని అయన పేర్కొన్నారు.

ఒక పరిమితి ఆదాయానికి మించిన వ్యక్తులు ఆదాయం పన్ను వివరాలనేగాక, బ్యాంకు డిపాజిట్లలో వున్న మొత్తాలు, వాటాల కొనుగోలు గురించిన వివరాలను కూడా ప్రకటించాలని ఆదేశించాలని జనసంఘ్ నాయకుడు సూచించారు.

వాంఛూ కమిటీచేసిన సూచనల పద్ధతిలో ఆదాయం పన్ను చట్టాలను సవరించాలని అయన సూచించారు.

కాంగ్రెసు ప్రభుత్వం రాజకీయ విదేశాంగ విధానాలను కూడా శ్రీ అద్వానీ విమర్శించారు.

### ఇండియాకు స్వతంత్ర విదేశాంగ విధానం

ప్రాంతీయ సహకారం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తూ ఇండియా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంబించాలని జనసంఘం అభిప్రాయపడుతున్నట్లు జనసంఘం వర్కింగ్ కమిటీ ఆమోదించిన విదేశాంగ విధాన ప్రకటనలో పేర్కొన్నారు.

ఇండియా విదేశాంగ విధానం ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో వుండాలని కూడా ఆ ప్రకటనలో కోరారు.

ప్రపంచంలో ఎక్కువ దేశాలు బాగా అభివృద్ధి చెందినట్టివని. ఆ దేశాలలో దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను, అవారోగ్యాన్ని నిర్మూలించడానికి శాంతి అవసరమని అప్రకటనలో పేర్కొన్నారు.

## శ్రీ బలరాజ్ మధోక్ ఆకస్మికంగా ఢిల్లీ పయనం

పార్టీ మహాసభలో పాల్గొనడానికి ఇక్కడికు వచ్చిన జనసంఘ్ మాజీ అధ్యక్షుడు శ్రీ బలరాజ్ మధోక్ నిన్న రాత్రి ఆకస్మికంగా ఢిల్లీ తిరిగి వెళ్ళారు.

పార్టీ మహాసభ ప్రారంభ సమావేశంలో వివాదాన్ని నివారించడానికి తాను ఢిల్లీ వెడుతున్నట్లు శ్రీ మధోక్ చెప్పారు.

పార్టీ తన విధానాన్ని మార్చుకున్నట్లు ఇటీవల పార్టీ కొన్ని సంవత్సరాలుగా అయిన పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తున్నారు. దానిపై పార్టీ వర్కింగ్ కమిటీలో చెలరేగిన తీవ్రవాదోపవాదాలు జరిగాయి.

వియత్నాం యుద్ధ విరమణ పరిణామాలు తనకు పూర్తి అసంతృప్తి కలుగజేశాయని దక్షిణ వియత్నాం అధ్యక్షుడు గుయన్‌వాన్ థియూ నిన్న సైగాన్‌లో అన్నారు.

## హైదరాబాద్‌లో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణాకేంద్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 9— టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సులో ప్రయోగ సాంకేతిక పరీక్షలను నిర్వహించేందుకు ఈ సంవత్సరంనుంచి హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని నెలకొల్పినట్టు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. నారాయణ్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఈ కేంద్రంలో దిగువ తెలిపిన కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

టైప్ రైటింగ్, అగ్రికల్చర్, ఆర్కిటెక్చర్, డ్రాయింగ్, ఉద్యానవన, హ్యాండ్ లూమ్ వీవింగ్, ఇండియన్ మ్యూజిక్, టైలరింగ్, అంబ్రాయిడరీ, నీడిల్ వర్క్, దుస్తుల తయారీ, కట్టింగ్.

ఈ కోర్సులలో శిక్షణ పొందగోరేవారు ఇతర వివరాలకోసం కార్యదర్శి, రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ, హైదరాబాద్‌ను సంప్రతించవచ్చు.

## విజయవాడ డివిజన్‌లో రైళ్ల పునరుద్ధరణకు చర్యలు

### ప్రాంతీయ సైన్యానికి చెందిన రెండు దళాల సమీకరణకు రైల్వేశాఖ యత్నం

### 15 కోట్ల రూపాయల నష్టం వచ్చినట్లు అంచనా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— విజయవాడ—వాల్తేరు మార్గంలో రైళ్ళ రాకపోకల పునరుద్ధరణకు, ప్రత్యేకించి అత్యవసర పదార్థుల రవాణాకు, ప్రాంతీయ సైన్యానికి చెందిన రెండు దళాలను, పడ్డుపావుల నిర్వహణకు, మెయిన్ టెనెన్స్‌కు రైల్వే అధికారులు సమీకరిస్తున్నారు.

విజయవాడ డివిజన్‌లో పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి రవాణా శాఖ సభ్యుడు శ్రీ డి.ఎం. కౌల్ నేడు విమానంలో సికింద్రాబాద్ వెళ్ళారు. విజయవాడ డివిజన్‌లో రైళ్ళ రాకపోకలను రద్దు చేయడంతో దక్షిణాదిలో అన్ని రైళ్ళ సంబంధాలు తెగిపోయాయి

ప్రత్యేక రాష్ట్రవాదులు రైల్వే నిర్బంధిని బెదిరించడంవల్ల, రైల్వే ఆస్తులపై దాడులు చేయడంవల్ల 141 ప్యాసింజరు రైళ్ళు, 112 గూడ్సురైళ్ళు రద్దు చేసినట్టు ఇందువల్ల దక్షిణాదిలోని పరిశ్రమలకు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు బాగా దెబ్బ తిన్నట్టు రైల్వే మంత్రిత్వశాఖ నేడు చేసిన పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

రైల్వే ఆస్తుల నష్టంతో సహా మొత్తం సుమారు 15 కోట్ల రూపాయలు రైల్వేస్‌కు నష్టం వచ్చినట్లు అంచనా వేస్తున్నారు.

దక్షిణ, దక్షిణ మధ్య, అగ్నేయ రైల్వేలలో 32 మెయిల్ రైళ్ళుగాని ఎక్స్‌ప్రెస్ రైళ్ళుగాని, 112 ప్యాసింజరు రైళ్ళు రద్దు చేయడంగాని, పాక్షికంగా రద్దు చేయడంగాని జరిగినట్టు ఆ ప్రకటనలో తెలియజేశారు.

మీటర్‌గేజ్, బ్రాడ్ గేజ్ లైనులు రండింటిలోని ఈ రద్దు జరిగింది.

112 గూడ్సురైళ్ళు నిలిపివేయబడ్డాయి. దాదాపు 20వేల వ్యాగన్లు కదలకుండా ఉండిపోయాయి. దక్షిణమధ్య రైల్వేలో 10,500, దక్షిణ, దాని పొడుగు రైల్వేస్‌లు 9వేల వ్యాగన్లు నిలబడి వుండిపోయాయి.

### 11 న ఆంధ్ర ప్రాంతం సమాజవాది యువజన సభ సమావేశం

విజయవాడ, ఫిబ్రవరి 9— ప్రత్యేకాంధ్ర ఉద్యమం గురించి చర్చించి, ఉద్యమాన్ని తీవ్రతరంచేయడానికి, భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించడానికి ఆంధ్ర ప్రాంతం సమాజవాది యువజనసభ కార్యకర్తలసమావేశాన్ని ఇక్కడి నవరంగ్ టాకీస్ రోడ్డు సోషలిస్టుపార్టీ ఆఫీసులో 11 వ తేదీసాయంత్రం నాలుగు గంటలకు ఏర్పాటుచేశారు.

## 'రాష్ట్రవిభజన వివరాల చర్చలకే సమావేశం'

### శ్రీ తెన్నేటి ప్రకటన

విశాఖపట్నం, ఫిబ్రవరి 9— ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న ఆందోళనకు శ్రీమతి ఇందిరా గాంధీ వెంటనే ఒక నిర్ణయం చేయకపోవడం, జాప్యం చేయడం కారణమని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం పన్న ఇక్కడి విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఆరోపించారు.

శ్రీ గౌతు లచ్చన్న కూడా ఆ గోష్ఠిలో పాల్గొన్నారు. గత పదిహేను రోజులుగా శ్రీ శంకరగిరిలోను, ఇంకా పలువురితోను చర్చలు జరపడంవల్ల రౌండ్ టేబుల్ సమావేశం ప్రయోజనం పూర్తి అయ్యిందని కూడా శ్రీ తెన్నేటి అన్నారు.

ఇప్పుడు ఏదైనా సమావేశం జరగాలంటే రాష్ట్ర విభజనకు సంబంధించిన వివరాలు చర్చించడానికే జరగాలని ఆయన అన్నారు.

## హైదరాబాద్‌లో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణాకేంద్రం

హైదరాబాద్, ఫిబ్రవరి 9— టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సులో ప్రయోగ సాంకేతిక పరీక్షలను నిర్వహించేందుకు ఈ సంవత్సరంనుంచి హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని నెలకొల్పినట్టు రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎ. ఎల్. నారాయణ్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఈ కేంద్రంలో దిగువ తెలిపిన కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

టైప్ రైటింగ్, అగ్రికల్చర్, ఆర్కిటెక్చర్, డ్రాయింగ్, ఉద్యానవన, హ్యాండ్ లూమ్ వీవింగ్, ఇండియన్ మ్యూజిక్, టైలరింగ్, అంబ్రాయిడరీ, నీడిల్ వర్క్, దుస్తుల తయారీ, కట్టింగ్.

ఈ కోర్సులలో శిక్షణ పొందగోరేవారు ఇతర వివరాలకోసం కార్యదర్శి, రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ, హైదరాబాద్‌ను సంప్రతించవచ్చు.


గొప్ప అవకాశము—పాప్యులారిటీ పోటీ

వేల రూపాయలు 552 బహుమతులు గెలుపొందండి

ఎంట్రీ ఫీజు లేదు



# ఇంటర్ పరీక్షలు మే నెలకు వాయిదా

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం : అయితే ఎస్.ఎస్ ఎల్.సి. పరీక్షలు జరుగుతాయట

హైదరాబాద్. ఫిబ్రవరి 8— ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుత సంక్షోభం దృష్ట్యా. ఆ ప్రాంతంలో ఇంటర్మీడియెట్ పరీక్షలను మార్చి నుంచి మే నెలకు వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

అయితే ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు మాత్రంయథావిధిగా జరుగుతాయని తెలిపింది.

నేడొక పత్రికా ప్రకటనద్వారా ప్రభుత్వం ఈ విషయం తెలిపింది.

"కళాశాలలో. యూనివర్సిటీలో మన విద్యార్థుల ప్రవేశానికి అవకాశం కల్పించేందుకు పరీక్షలు వాయిదా వేయడం అవసరం. ఏమైనప్పటికీ, కొలది రోజులలో తిరిగి విద్యాసంస్థలలో చేరేందుకు టీచర్లు. విద్యార్థులు అంగీకరించినట్టయితే. విద్యా సంవత్సరం కోల్పోకుండా కాపాడుకొనవచ్చు నని ప్రభుత్వం ప్రకటించింది.

సిలబస్ పూర్తి చేసేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని. ప్రాక్టికల్ ఎగ్జామినేషన్స్‌ను వికేంద్రీకరించాలని (డిసెంట్రలైజ్) ప్రభుత్వం నిర్ణయించింది.

ఎస్. ఎస్. ఎల్. సి. విషయంలో పరీక్షలు వాయిదావేయడం సాధ్యపడనందున. ఈ విషయంలో మొత్తం సిలబస్‌ను కవర్ చేయడం సాధ్యంకాదన్న సత్యాన్ని గుర్తించే విషయాన్ని ప్రభుత్వం గణనలోకి తీసుకుంటుంది.

## పత్రికలలో ప్రధాని, రాష్ట్రపతి ప్రకటనలు

### పెద్దాపురంలో నిరసన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం. ఫిబ్రవరి 9— తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా ప్రత్యేక ఆంధ్ర కార్యాచరణ సమితి సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ ప్రెసిడెంటు శ్రీ శలపాక వెంకటరావుగు అధ్యక్షతన జరిగినది.

మహోధృతం అవుతున్న ఆంధ్రోద్యమాన్ని తెలుసుకొనేందుకు ఆంధ్రలో పర్యటించకుండా శాంతి గురించి ప్రజాధనంలో పత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంట్ల రూపంలో ప్రకటనలు చేస్తున్న రాష్ట్రపతి - ప్రధాని తర్కము తీవ్రంగా నిరసిస్తూ వీరు తీర్మానించారు.

### మహిళల సదస్సు

తాలూకా ప్రత్యేక ఆంధ్ర కార్యాచరణ సమితి - ఆధ్వర్యాన మొన్న జరిగిన ఈ మహిళా సదస్సుకు శ్రీమతి దావరి రామేశ్వరి అధ్యక్షత వహించారు.

సభలో శ్రీమతి శలపాక సీతాదేవి, శ్రీమతి వసంతలక్ష్మి, కుమారి ఎస్. వి. భాగ్యలక్ష్మి. కుమారి ఎ. వి. ఎల్. కామేశ్వరి, శ్రీమతి వేదుల కృష్ణవేణి. శ్రీమతి వి. పద్మకుమారి. కుమారి ఎస్. లలిత కుమారి. శ్రీమతి గండికోట రాజేశ్వరమ్మ ప్రత్యేక ఆంధ్ర ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగించారు.

## కోదాడ కె. ఆర్. ఆర్. కాలేజి సిబ్బంది దుస్థితి

### 6 నెలలుగా జీతాలురాని వైనం

హైదరాబాద్. ఫిబ్రవరి 9— నల్లగొండ జిల్లా కోదాడలోగల కె. ఆర్. ఆర్. కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది ఇతర ఉద్యోగులకు గత ఆరు నేలలుగా వేతనాలు చెల్లించకపోవడంలేదని తెలంగాణాఅనుబంధ కళాశాల ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియచేశారు.

ప్రభుత్వం పరిస్థితిని అర్థం చేసుకుని. సిబ్బంది పస్తులుండకుండా కాపాడాలని ఆయన అన్నారు.

వరంగల్‌లో. సి. కె.ఎం. కాలేజికికూడా సహాయంగా ఇచ్చే గ్రాంటులు అందడం లేదని. వలితంగా ఉపాధ్యాయులు సిబ్బంది పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నారని ఆయన తెలిపారు.

## ద్రోణాచలం వద్ద ఆరుగురి అరెస్టు

### రైలును ఆపడానికి ప్రయత్నించగాపోలీసుల చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు. ఫిబ్రవరి 9— ద్రోణాచలం వద్ద ఆరుగురు ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులను పోలీసులు అరెస్టుచేశారు రెండు రైళ్ళను ఆపివేయడానికి మూడు వందల మంది ప్రయత్నించగా ఈ అరెస్టులు జరిగినవి. అరెస్టయినవారిలో శ్రీయుతులు బి. జయరామిరెడ్డి సి. చంద్రశేఖరరెడ్డి. కె. సుబ్బారాయుడు. జి పుల్లయ్య, రాధాకృష్ణమూర్తి.పోలయ్యశెట్టి ప్రభృతులు వున్నారు

శాసనసభ్యులు శ్రీ పి. రాజ్యరావు. గవర్నర్ సహకారాలు శ్రీ కరీన్‌కు వ్రాసిన లేఖలో భాజాపురం చెరువును వెంటనే నిర్మించాలని విజ్ఞప్తిచేశారు.

## విశాఖపట్నంలో ముగ్గురి అరెస్టు

విశాఖపట్నం. ఫిబ్రవరి 8— ఆంధ్ర సేన అధ్యక్షుడు శ్రీ పి. పద్మనాభరావు. కార్మికనాయకుడు శ్రీ ఎం. ఎస్. శాస్త్రి. కి డి. శంభూరావులను నేడిక్కడ అంతరంగిక భద్రతాచట్టం క్రింద పోలీసులు అరెస్టు జేశారు.

## శ్రీ ఎం. రాంపురే మృతికి ఆచార్య రంగా సంతాపం

కర్నూలు. ఫిబ్రవరి 9— గుల్బర్గా జిల్లాకు చెందిన శ్రీ మహాదేవప్ప రామ్‌పురే మృతి ఇండియాలో ఉన్నత విద్యావిభృద్ధికి పెద్ది దెబ్బ అని ఆచార్య రంగా ఒక సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ రాంపురే మెడికల్. ఇంజనీరింగ్ కళాశాలలు స్థాపించారని. గత 15 సంవత్సరాలుగా కొన్ని వేలమంది ఆ కాలేజీలో ఉన్నత విద్య అభ్యసించారని శ్రీ రంగా పేర్కొన్నారు.



నెల్లూరులో ముస్లింల ఆధ్వర్యాన జరిగిన సభలో ప్రసంగిస్తున్న శ్రీ కె. వి. ఆర్. వేదిరపై శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్. షేక్ అష్రఫ్. శ్రీ ఖుద్దూస్ ప్రభృతులను చూడవచ్చు

# రేపో, మాపో శ్రీయాదవ్‌కు ఆంధ్ర కాంగ్రెస్ నాయకుల నిర్ణయం నివేదన

హైదరాబాద్. ఫిబ్రవరి 8— ఆంధ్ర సమస్యపై చర్చలకోసం పార్టీ అధిష్ఠాన వర్గంనుంచి వచ్చిన ఆహ్వానానికి ప్రత్యేకాంధ్ర కాంగ్రెసు నాయకులు ఎలా స్పందించనున్నారన్న విషయం ఒకటి రెండు రోజులలోనే తేలిపోనున్నది.

ప్రత్యేకాంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షులైన శ్రీ బసిరెడ్డిని కాంటాక్టు చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ ఇక్కడే వున్నారు. ఏ విషయం ఒకటి రెండురోజులలోనే తేలిపోనున్నదని శ్రీ యాదవ్‌కు నేటి రాత్రి తెలియజేసినట్టు తెలుస్తున్నది.

కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ సుబ్బారెడ్డితో కర్నూలులో చర్చలు జరిపిన అనంతరం శ్రీ బసిరెడ్డి నేటి సాయంత్రం తిరిగి ఇక్కడికి చేరుకున్నాడు.

ఇది యిలావుండగా. శ్రీ సుబ్బారెడ్డిని చర్చలకు రావలసిందిగా వచ్చిన ఆహ్వానం ప్రధాన మంత్రి నుంచి వచ్చినదా లేక కాంగ్రెస్ ప్రెసిడెంట్‌నుంచి వచ్చినదా అన్న విషయమై కొంత గందరగోళం వున్నది.

తాను ప్రధానితో లేదా రాష్ట్రపతితో మాత్రమే చర్చలు జరపాలనని శ్రీ సుబ్బారెడ్డి నిదే నిదే స్పష్టం చేసిన విషయం అందరికీ తెలిసినదే.

## టెలిప్రింటర్, ట్రంక్ లైన్లకు అవరోధాలు

### విజయవాడ - సికిందరాబాద్ నగరాల మధ్య

విజయవాడ. ఫిబ్రవరి 8— విజయవాడ - సికిందరాబాదు నగరాల మధ్య వుండే టెలిప్రింటర్ ఛానల్స్‌ను, ట్రంక్ లైన్లను ఉద్యమకారులు ఈ నెల ఆరవ తేదీ అర్ధరాత్రి తెంచివేశారు.

వాటి మరమ్మతులు ఇంకా పూర్తి కాలేదు ఈరెండు నగరాలమధ్య 36 టెలిప్రింటర్ ఛానల్స్. 13 ట్రంక్ లైన్లు వున్నాయి.

వీటిని పునరుద్ధరించడానికి తంతితపాలా శాఖ ఉద్యోగులు చర్యలు తీసుకొనకుండా ఉద్యమకారులు వారిని ఓరోధిస్తున్నారని తంతి తపాలా శాఖ అధికారులు తెలిపారు.

విజయవాడ - సికిందరాబాదు నగరాల మధ్య వుండే 13 ట్రంక్ లైన్లలో రెండు హెచ్ఎంయల్ లైన్లు మాత్రం ఇప్పుడు పని చేస్తున్నాయి.

ప్రత్యేక రాష్ట్రోద్యమకారులు కో-అక్సియల్ రిపీటరను ధ్వంసం చేసిన కారణాన కో-అక్సియల్ కేబిల్ క్రిందవున్న బదులైన్లు పనిచేయడంలేదు.

ఉద్యమకారులు ఒక వెక్టస్ ఓవర్ హెడ్ లైన్లను కూడా తెంచివేశారు.

కళాఖట్టం వైపున వున్న వాడుగు టెలిప్రింటర్ లైన్లలో ఒక ఛానల్ మాత్రం గత రెండు రోజుల నుంచి పనిచేస్తున్నది. లైన్లను ఉద్యమకారులు తెంచివేసిన కారణాన ఈ పరిస్థితి ఏర్పడింది.

## లబ్బీపేటలో టెలిఫోన్స్ బాక్స్ ధ్వంసం

విజయవాడ. ఫిబ్రవరి 8— నేటి అర్ధరాత్రి ఇక్కడ లబ్బీపేట సెంటర్‌లోవున్న టెలిఫోన్స్ కనెక్షన్స్ బాక్స్‌కు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. వలితంగా అది పూర్తిగా ధ్వంసమైనది.

పెక్కు ఆఫీసులు ఇళ్ళ ఫోన్లు పని చేయడం మానివేశాయి.

## విజయవాడలో ప్రభుత్వ కార్యాలయం ఫైళ్ళకు నిప్పు

విజయవాడ. ఫిబ్రవరి 8— స్థానిక హైస్కూలుకు చెందిన కొంత మంది విద్యార్థులు నేడు కళాశాలు చేసివున్న సూపరింటెండెంట్ ఇంజనీరు (రోడ్లు-భవనాలు) కార్యాలయంలోకి వెనుక తలుపులు బద్దలుకొట్టి ప్రవేశించి, ఫైళ్ళు పెట్రోలు పోసి తగులబెట్టినట్టు తెలుస్తున్నది. కావలాదారు వకాలంలో చర్య తీసుకొని మంటలు నార్పివేసి, భవనానికి పెద్ద నష్టం జరగకుండా కాపాడినట్టు కూడా తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యపై పాలకొల్లులో జరిగిన సభలో ప్రసంగిస్తున్న శ్రీ తెన్నేటి విశ్వనాథం

# పొగాకు కంపెనీలకు ఆంధ్రసేన హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు. ఫిబ్రవరి 8—జిల్లా 'ఆంధ్ర సేన' కన్వీనరు శ్రీ వి. అప్పలనాయుడు ఈ కింది విధంగా తెలియచేశారు :

"రైతులవద్ద పొగాకుపండి అమ్మకానికి సిద్ధంగా వున్న ఈ తరుణంలో పొగాకు కంపెనీల యజమానులు కొనుగోలుకు సిద్ధంగా లేకపోవడంచేత రైతులు విపరీతమైన నష్టానికి గురవుతున్నారు.

ఉద్యమం సందర్భంగా కంపెనీలను తెరవడానికి సిద్ధంగాలేమని వారు చెబుతున్న సమాధానం సరిగా లేదు.

ధ్యాంకులు. సెంట్రల్ ఎక్సైజు ఆఫీసులు అగ్రమార్కు ఎక్సైజు ఆఫీసులు ప్రత్యామ్నాయ దినాలలో పనిచేస్తూ. ఉద్యమకారులు ప్రజలకు వివిధమైన ఇబ్బందులు కలుగకుండా ఉద్యమాన్ని నడుపుతున్న ఈ స్థితిలో పొగాకు కంపెనీలవారు పొగాకు కొనుగోలు చేయకపోవడం సరయిన కారణం కనిపించడం లేదు.

కంపెనీల వ్యాపార కార్యకలాపాలకు ఎట్టి ఆటంకం కలుగని ఈ స్థితిలో కంపెనీలను తెరవని పొగాకు వ్యాపారాన్ని యధావిధిగా నిర్వహించవలసినదిగా గుంటూరు జిల్లా 'ఆంధ్ర సేన' పొగాకు కంపెనీల వారికి విజ్ఞప్తిచేస్తున్నది.

ప్రతి

ప్రత్తి వ్యాపారులు ఇంతకు పూర్వం గ్రామాలకువెళ్ళి ప్రత్తిని కొనుగోలుచేయడం రివాజు. ఇప్పుడు ప్రత్తి వ్యాపారస్తులు ప్రత్తిని ప్లాటుఫారానికి తెచ్చి అమ్మవలసినదిగా చెబుతున్నారట. ఇది వ్యాపారస్తులు, రైతాంగాన్ని ఇబ్బంది పెట్టినట్టే.

మీరు మేము అనే భారతమ్యం లేకుండా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొరకు మనం పోరాడుతున్న ఈ సమయంలో రైతాంగానికి ఇలాంటి ఇబ్బందులు కలిగించబడ్డాయని "ఆంధ్ర సేన" విజ్ఞప్తి చేస్తున్నది."

## 'నక్సలైట్లను విడుదల చేయాలి'

### కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 8— నక్సలైట్ ఖైదీలను విడుదల చేయవలసిందని కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ నేడు విజ్ఞప్తి చేశారు.

నక్సలైట్ ఖైదీల తరపున వాదించడానికి, విడుదలకు ఏర్పాటు చేసిన అఖిల భారత సదస్సు సన్నాహక సంఘ కన్వీనరీకు వ్రాసిన లేఖలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. వారిని జైళ్ళలో ఉంచడానికి కారణం కనిపించడంలేదని సమానత్వం, దోపిడీలనుంచి విముక్తి ప్రాతిపదికగాల కొత్త సమాజం ఏర్పాటు చేయాలన్న ఉన్నతాదర్శాలతో ఉత్తేజితులైన వారిలో అధిక సంఖ్యాకుల విడుదలకు ప్రభుత్వాన్ని ఒప్పించడం,ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం సరియైనచర్య కాగలదని ఆయన అన్నారు.

నక్సలైట్ల అభిప్రాయాలతో, పద్ధతులలో ఎవరైనా ఏకీభవించవచ్చు. కాని. ఈ యువకులను నేరస్తులుగా పరిణమించకూడదనడంలో ఎట్టి అనుమానం లేదు. వారిని కర్పంధం ద్వారా పూర్తిగా తుడిచి పెట్టే విధానాన్ని అనుసరించడానికి ఎవరైనా ప్రయత్నిస్తే తమను కూడా మోసగించుకోవడం అవుతుందని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

ఒప్పించడం ద్వారా చర్చలద్వారా నక్సలైట్లను సరియైన విధానాలు అవలంబించేటట్టు చేయడానికి ప్రయత్నాలు చేయాలని ఆయన కోరారు.

# యు. పి. తో సహా ఐదు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ

## శ్రీ చరణ్ సింగ్ సూచన

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 8— ఉత్తరప్రదేశ్. బీహార్. మధ్యప్రదేశ్. రాజస్థాన్. ఒరిస్సా రాష్ట్రాలు జనాభా దృష్ట్యా. విస్తీర్ణం దృష్ట్యా పెద్ద రాష్ట్రాలుగా వున్నాయని. వాటిని 10 చిన్న రాష్ట్రాలుగా పునర్వ్యవస్థీకరించాలని. భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు. యు.పి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్. కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తూ నేడు ఒక ప్రకటన చేశారు.

యు పి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ వచ్చేనెల 23వ తేదీన అలహాబాద్‌లో జరిగే భారతీయ క్రాంతిదళ్ బి.కె.డి యు.పి రాష్ట్ర శాఖ సమావేశంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించే విషయంలో ఒక నిర్దిష్టమైన వైఖరిని అవలంబించడానికి ఒక నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించడం జరిగి లేనే ఆర్థికంగా వెనుకబడివున్న కొన్ని రాష్ట్రాల పరిస్థితి మెరుగుపడడానికి వీలు కలుగుతుందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఆర్థికంగా వెనుకబాటుతనం. పరిపాలనా సౌలభ్యం ప్రాతిపదికపై రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించడం అవసరం అని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

## విజయవాడలో విద్యుచ్ఛక్తి బోర్డు ఆఫీసు మూసివేత

### ప్రభుత్వ కళాశాల విద్యార్థుల పికెటింగ్ ఫలితంగా

విజయవాడ. ఫిబ్రవరి 8— స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. ఆర్. మోహన్ కుమార్ ఆధ్వర్యాన నేటి ఉదయం పది గంటలకు ఇప్పుడు రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు కార్యాలయంవద్ద విద్యార్థులు పికెటింగ్ జరిపి కార్యాలయాన్ని మూసివేయించారు.

అయితే, ఎమర్జన్సీ ఉద్యోగులు మాత్రం ఉదయం 8 నుంచి 12 గంటలవరకు పని చేయడానికి అంగీకరించారు.



ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ సత్తెనపల్లిలో జరిగినసభలో ప్రసంగిస్తున్న శ్రీ నిశ్శంకరావు వెంకటరత్నం. శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు, డాక్టర్ రాములను ఫొటోలో చూడవచ్చు

## వరంగల్లు మునిసిపల్ ఉద్యోగి మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానం ఆమోదం

వరంగల్లు. ఫిబ్రవరి 9— పట్టణ మునిసిపాలిటీలో అప్పర్ డివిజన్ క్లర్కు శ్రీ వి. వెంకటరెడ్డి అకస్మిక మృతిపట్ల సంతాపం వ్యక్తపరుస్తూ మునిసిపాలిటీ అధికారులు. సిబ్బంది సమావేశమై తీర్మానం ఆమోదించారు.

ఆయన కుటుంబానికి సిబ్బంది పాసుబుతి తెలియపరుస్తూ. ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. తొలుత శ్రీ రెడ్డి స్మృతిహేతుకంగా ఆఫీసర్లు. సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎం. ఎ. రషీద్ అధ్యక్షతలో సంతాప సమావేశం జరిగింది.

# "ఆంధ్ర ప్రాంతంలో పోలీస్ ప్రభుత్వాన్ని ఏర్పరచాలి"

## నెల్లూరు సభలో శ్రీ రత్నసభాపతి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు. ఫిబ్రవరి 9— పోలీస్ ప్రభుత్వాన్ని ఏర్పరచాలని కడప జిల్లా శాసన సభ్యుడు శ్రీ రత్నసభాపతి మొన్న ఇక్కడ ఒక బహిరంగసభలో అన్నారు.

ఉద్యోగులందరు ఆఫీసులకు వెళ్ళాలని, వ్యాపారస్థులు పన్నులను ట్రెజరీలకు కట్టకుండా ఉద్యోగులకు జీతాలుగా ఇవ్వాలని ఆయన సూచించారు.

ప్రజా న్యాయస్థానాలను నెలకొల్పాలని ఆయన సూచించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు. ప్రధాన మంత్రి. హోంమంత్రి, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్. పోలీసు సూపరింటెండెంట్స్, జిల్లా కలెక్టర్లు అంధులపై హింసాకాండ సాగించారని ఆరోపించారు.

రాజకీయ నాయకులు అసమర్థంవడుతూ వుంటే ప్రజలు వారిని సరిచేయాలని అన్నారు.

ప్రధాని ఇందిరతో చర్చలకై ఢిల్లీ వెళ్ళే ఉద్యమ నాయకులు ప్రత్యేక ఆంధ్రకు అంగీకరించాలిగాని మరెటువంటి సూత్రానికి ఒప్పుకోరాదని శ్రీ రత్నసభాపతి పేర్కొన్నారు.

ప్రత్యేకరాష్ట్ర వాదనతో ప్రధాని ఇందిర ముందు శ్రీ చెన్నారెడ్డి మాత్రమే నిలబడినారని. ఎన్నికలలో కాంగ్రెసు వారిని ఓడించగలిగారని ఆయన వివరించారు.

తమ అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వాన్ని అనుసరింపచేయడానికి మేధావులు గట్టిగా ఆలోచించాలని అన్నారు.

ఏమీ తెలియని వారిపై అన్యాయంగా కేసులు పెట్టవలదని. అలాగయితే తీవ్రమైన పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని పోలీసులను శ్రీ రత్న సభాపతి హెచ్చరించారు.

కడప న్యాయవాది శ్రీ హనుమంతరెడ్డి మాట్లాడుతూ. ఆంధ్ర ఉద్యమాన్ని అణచడానికి సమైక్యతావాదు లనబడేవారు రాయలసీమ ఆంధ్ర ప్రజల మధ్య రాజధాని సమస్యను లేవనెత్తుతున్నారని ఆరోపించారు.

ప్రత్యేకాంధ్ర వచ్చిన తరువాత ఆ సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనవచ్చునని అన్నారు.

కడప జిల్లా సి. ఆర్. పి వి ఎదుర్కొనడంలో సాహసాన్ని చూపిస్తున్నదని. అవసరమైతే కడప జిల్లా ప్రజలు నెల్లూరు జిల్లాకు బాసటగా నిలుస్తారని హామీఇచ్చారు.

సభకు ఎస్. టి ఓ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ జితేంద్రబాబు అధ్యక్షత వహించారు.

శ్రీ భాదర్. నాగభూషణం. కృష్ణ రావు. మూలం రమణయ్య ప్రసంగించారు.

శాంతియుతంగా ఉద్యమాన్ని సాగిస్తున్న ఆంధ్రులపై పోలీసు కాల్పులు జరిపించడంలో ప్రధాని ఇందిర పాకిస్తాన్ నియంత యాహ్యాఖాన్ వలె ప్రవర్తిస్తున్నారని ఆంధ్ర లాయర్లు కేంద్ర కార్యాచరణ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వి. కాత్రు ఒక పత్రికా ప్రకటనలో ఆరోపించారు.

ఆంధ్రలో పోలీసులు జరిపిన కాల్పులు. అత్యాచారాలపై సమగ్రమైన దర్యాప్తుజరిపి 15వ తేదీన కాకినాడలో జరిగే ఆంధ్ర న్యాయవాదుల సమావేశ నివేదికను సమర్పించే విధిత్తం అయిన జిల్లా అంతటా పర్యటించారు.

ఆంధ్రలో సి. ఆర్. పి. ఘాతకాలన్నీ ఒకే విధంగా జరిగినాయని ఆయన అన్నారు.

జిల్లా మేజిస్ట్రేటుతో మాజీ మంత్రి అని అనిపించుకొన్న సమైక్యవాది లాలాచీ పడగా నెల్లూరులో కాల్పులు ప్రారంభమైనాయని శ్రీ కాత్రు పేర్కొన్నారు.

ఒంగోలులో శాంతియుతంగా ఆందోళన సాగిస్తున్న ప్రదర్శకులు. విద్యార్థులపై జిల్లా మేజిస్ట్రేటు వివక్షతారహితంగా కాల్పులు జరిపించినట్టు డాక్టర్ బి.వి.ఎల్. నారాయణ వల్ల తెలుస్తున్నదని అన్నారు.

### బంగారుపేటలో సభ

నిన్న రాత్రి వెంకటగిరి తాలూకా బంగారుపేట గ్రామంలో ప్రత్యేకాంధ్ర సాధనకై బహిరంగ సభ జరిగింది. శాసన సభ్యుడు శ్రీ ఓ. వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు మేనకూరు గోపాల కృష్ణారెడ్డి, కలవకూరి వెంకటరెడ్డి. ఆర్. ఎల్. రెడ్డి, వెంకురెడ్డి ప్రసంగించారు.

చిత్రగుంట రైల్వే స్టేషన్‌పై దాడి జరగడంగాని. దగ్ధం గావించడమనడంగాని జరగలేదని. డ్యూటీలకు హాజరు కారాదని అధికారులను హెచ్చరించినట్టు మాత్రమే జరిగిందని పోలీసు సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఈ విషయమై రేడియోలో వచ్చినవార్త పూర్తిగా అసత్యమైంది.

ఆందోళనకారులు నిన్న రాత్రి ఆలూరు టెలిఫోన్ ఎక్స్చేంజిని దగ్ధం గావించడానికి ప్రయత్నించారు. అయితే పోలీసులు హుటాహుటిగావచ్చి ప్రమాదం తప్పించారు. నష్టం ఏమీ జరుగలేదు.

## బుచ్చిరెడ్డిపాలెంలో ఆంధ్రసేన కార్యకర్తల అరెస్టు

బుచ్చిరెడ్డిపాలెం టెలిఫోన్ ఎక్స్చేంజిని ధ్వంసం చేయడానికి నిన్నరాత్రి ప్రయత్నించారన్న అరోపణపై ఎనిమిదిమంది ఆంధ్ర సేన విద్యార్థులను అరెస్టుచేసి నెల్లూరు జైలుకు పంపించారు.

శ్రీయుతులు బి. వేణుగోపాల్‌రెడ్డి. ఎమ్. రామమోహనరెడ్డి. ఎ. సుబ్బారామరెడ్డి. ఎ. భాస్కరరెడ్డి. బి. వసంతకుమారరెడ్డి. మహమ్మద్ ఇస్మాయిల్. మరి ఇద్దరు అరెస్టు అయినారు.

# కాకినాడలో ప్రత్యేకాంధ్ర నాయకుల నిర్బంధం

## అరెస్టులతో ఉద్యమం ఆగబోదని యువజన సమాఖ్య ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ. ఫిబ్రవరి 9— యువ నాయకులు శ్రీ గురిజాడ అప్పారావును మొన్న ఇక్కడ అంతరంగిక భద్రతా చట్టంక్రింద అరెస్టుచేశారు. ఈయనను అరెస్టు చేయడానికి ఫిబ్రవరి నాలుగవ తేదీన పోలీసులు ప్రయత్నించారు. అయితే ఆయన పట్టణంలో లేనందున సాధ్యంకాలేదు. మొన్న పట్టణానికి తిరిగివచ్చినతరువాత శ్రీ అప్పారావు స్వయంగా పోలీసు సూపరింటెండెంటు వద్దకు వెళ్ళి అరెస్టయినారు.

40 రోజుల నిర్బంధం తరువాత అరెస్టయిన నలుగురిలో ఆయన ఒకరు. ఆయనను ఏళాఖ సెంట్రల్ జెయిల్‌కుపంపారు. అంతకు ముందు జెయిల్‌పై విడుదలైన శ్రీ మీసాల గాంధిని కూడా ఏళాఖ జైలుకు పంపారు.

### యువజన సమాఖ్య నిరసన

శ్రీయుతులు మూతల రాధ. డి. వి. ప్రసాదరావు. డాక్టర్ కె. కృష్ణమూర్తి. వెంకటరావు. ఎమ్. వి. ఎస్. గాంధి. గాదె సుధాకర్. కుతాబుద్దీన్. ఎ. కె. మనోహరరావులతోపాటు పలువురు నాయకులను అరెస్టు చేసినందుకు స్థానిక యువజన సమాఖ్య నిరసన తెలిపి. అరెస్టులతో ఆందోళన ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

### బహిరంగసభ

మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో స్థానిక ఇంగ్లీసు పత్రిక సంపాదకులు. రాష్ట్ర ప్రయాణికుల సంఘం కార్యదర్శి శ్రీ కృష్ణజీ ప్రసంగిస్తూ ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని మొదట విద్యార్థులు, ఎన్.జి.ఓ.లు ప్రారంభించారని. కాంగ్రెసువాదులు చిట్టచివరకు తప్పనిసరి అయి ఉద్యమంలో చేరారని అన్నారు. ఈ ఆందోళనను 1952 నాటి ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఉద్యమంతో పోల్చారు.

మూడు నెలలుగా త్యాగాలు చేస్తున్నప్పటికి రాష్ట్ర విభజన జరగపోవడానికి ఉద్యమంలో చాల అలస్యంగా చేరిన కాంగ్రెస్ వాదులే కారణమని ఆయన విమర్శించారు.

లెజిస్లేటర్లందరు అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన సూచించారు.

జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. ఆన్. శ్రీమతి వేమగుంట పాపాయమ్మ ప్రభృతులు కూడా ప్రసంగించారు.

## రాజమండ్రిలో అరెస్టులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి. ఫిబ్రవరి 9— పట్టణ కార్యాచరణ కార్యదర్శి శ్రీ మిరియాల వెంకటరావును పోలీసులు నిన్న అంతరంగిక భద్రతాచట్టంక్రింద అరెస్టుచేశారు.

144 వ సెక్షన్‌ను విధించినందుకు శ్రీయుతులు ఎ. సాంబమూర్తి. వి. సత్యానందం. వాకా అప్పలస్వామి. శ్రీమతి మంతెన ప్రభావతిలను అరెస్టుచేశారు. వారికి అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ కె. హరిరావు ఒకరోజు జైలుశిక్ష విధించారు.

పట్టణ కార్యాచరణ సంఘం మొన్న రాత్రి సమావేశమై ఏదువలేదీన సామూహిక విరసన దినంగా పాటించాలని. ఆ రోజున సామూహిక రిలే నిరాహారదీక్షలు జరపాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి శ్రీ ఎ. వి. నాగేశ్వరరావు అధ్యక్షతవహించారు. ఆ రోజు దుకాణాలు, హోటల్స్, ఇతరసంస్థలు మూసివేయాలని విజ్ఞప్తిచేశారు. సంఘం కార్యదర్శిగా శ్రీ - పి. అప్పారావును కోఆప్టు చేసుకున్నారు.

రాష్ట్రవిభజనను బలపరుస్తూ శ్రీ సంజీవ రెడ్డి ప్రకటన చేసినందుకు పాత కాంగ్రెస్ పట్టణ శాఖ సంతోషం వ్యక్తం చేసింది. ఆంధ్రోద్యమానికి నాయకత్వం వహించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమానికి మద్దతు సంపాదించే నిమిత్తం ఇతర రాష్ట్రాలలో పర్యటించాలని ప్రత్యేకాంధ్ర ఉద్యమ నాయకులకు విజ్ఞప్తిచేశారు.

## "ప్రజలే ఉద్యమాన్ని సాగించాలి"

### కంచికచర్ల సభలో పలువురి ఉద్బోధ

కంచికచర్ల. ఫిబ్రవరి 9— ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని తక్షణమే గుర్తించాలని కోరుతూ కంచికచర్లలో ఫిబ్రవరి అయిదవ తేదీన గొప్ప బహిరంగ సభ జరిగింది. ఈ సభకు శ్రీ చింతా వెంకటేశ్వరరావు అధ్యక్షతవహించారు.

శాసనసభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వం సోడా బుడ్లకు బెదరి సోడాగ్యాసు పేలెందర్లు స్వాధీనంచేసికొనడం ప్రభుత్వం తన పరికిరణాన్ని ఏ

## ది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు

వెంకటరాయపురం - తణుకు

## షేర్ హోల్డర్లకు నోటీసు

కిగువ విషయములు పరిగణించుటకు ది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్. షేర్ హోల్డర్ల 25వ వార్షిక సర్వసభ్య సమావేశము 1973 మార్చి 5వ తేదీ సోమవారం గం॥ 3 00 కు వెంకటరాయపురం, మండపాక గ్రామ శివారు. తణుకులోని కంపెనీ రిజిస్టర్డు కార్యాలయములో జరుగుతుందని యిందు మూలముగా తెలియజేయబడినది.

1. 30-9-1972 కు అంతమయ్యే సంవత్సరమునకు డైరెక్టరు రిపోర్టు మరియు ఆడిట్ చేయబడిన బ్యాలన్స్ షీటు మరియు లాభ నష్టముల అక్కౌంటు పరిశీలించి ఆమోదింపబడుట.
2. ప్రిఫరెన్స్ మరియు ఆర్డినరీ షేర్లపై డివిడెండ్స్ ప్రకటించుట
3. రొటేషన్ ద్వారా రిటైరు అయ్యే శ్రీ ఎన్. నరేంద్రనాథ్ చౌదరి స్థానే డైరెక్టరును ఎన్నిక చేయుట. అయితే తిరిగి డైరెక్టరుగా నియామకమునకు వీరు అర్హులు అయివున్నారు.
4. రొటేషన్ ద్వారా రిటైరుఅయ్యే శ్రీ పి. సత్యేంద్రనాథ్ చౌదరి స్థానే డైరెక్టరును ఎన్నిక చేయుట. అయితే తిరిగి డైరెక్టరుగా నియామకమునకు వీరు అర్హులు అయివున్నారు.
5. రొటేషన్ ద్వారా రిటైరుఅయ్యే శ్రీ వి. కె. డి. వి. సత్యనారాయణరాజు స్థానే డైరెక్టరును ఎన్నిక చేయుట. అయితే తిరిగి డైరెక్టరుగా నియామకమునకు వీరు అర్హులు అయివున్నారు.
6. వార్షిక సర్వసభ్య సమావేశము వరకు డైరెక్టరుగా వుండే శ్రీ జె. వి. రామయ్యాజీ స్థానే డైరెక్టరును ఎన్నిక చేయుట. అయితే తిరిగి డైరెక్టరుగా నియామకమునకు వీరు అర్హులై వున్నారు.
7. 1972—73 సంవత్సరమునకు ఆడిటర్లను నియామకము చేయుట. వారి రెమ్యూనరేషన్ నిర్ణయించుట.
8. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పోటిషేషన్, ప్రకారము ఈ వార్షిక సర్వసభ్య సమావేశము ముగింపు నాటి నుండి ఆ తర్వాత జరిగే వార్షిక సమావేశము ముగింపునాటి వరకు ఎలిమినేటు అయినగాను కాస్ట్ ఆడిటరును - నియమించుట. శ్రీ జి. వి. ఎస్. రంగారావు, బి. కాం., ఎఫ్. సి. ఎ., ఎ. ఐ. సి. డబ్ల్యు. ఎ. గారిని కంపెనీ కాస్ట్ ఆడిటరుగా నియమించుటకుగాను ఒక షేర్ హోల్డరు నుండి నోటీసు వచ్చినది.
9. ప్రభుత్వ నూతన విధానము ప్రకారము కంపెనీయొక్క నికర లాభములలో పొందే 1% కమిషన్ 1—10—1972 నుండి వసులుకొనేందుకు మేనేజింగ్ డైరెక్టరుచే చేయబడినవలంటరీ అఫర్ పరిశీలించుట
10. ప్రభుత్వ నూతన విధానము ప్రకారము కంపెనీ యొక్క నికర లాభములలో పొందే 1% కమిషన్ 1—10—1972 నుండి వసులుకునేందుకు జాయింట్ మేనేజింగ్ డైరెక్టరు (టెక్నికల్)చే చేయబడిన వలంటరీ అఫర్ పరిశీలించుట.
11. ప్రభుత్వ నూతన విధానము ప్రకారము కంపెనీ యొక్క నికర లాభములలో పొందే 1% కమిషన్ 1—10—1972 నుండి వసులుకునేందుకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుచే చేయబడిన వలంటరీ అఫర్ పరిశీలించుట.
12. కేంద్ర ప్రభుత్వము మరియు ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్‌ల అప్రూవల్‌కు లోబడి 1-8-1973 నుండి ఆ తర్వాత అయిదు సంవత్సరాల కాలము శ్రీ వి. వి. రామయ్యను కంపెనీ యొక్క జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (టెక్నికల్)గా నియామకము పొడిగింపు పరిశీలించుట.
13. కేంద్రప్రభుత్వము మరియు ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్‌ల అప్రూవల్‌కు లోబడి 1-8-1973 నుండి ఆ తర్వాత అయిదు సంవత్సరాల కాలము శ్రీ వి. వి. రామయ్యను కంపెనీ యొక్క జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (టెక్నికల్)గా నియామకము పొడిగింపు పరిశీలించుట.
14. కేంద్ర ప్రభుత్వము మరియు ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్‌ల అప్రూవల్‌కు లోబడి 1-8-1973 నుండి ఆ తర్వాత 5 సంవత్సరముల కాలము శ్రీ యం. వెంకట్రాయుడును కంపెనీయొక్క ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా నియామకము పొడిగింపు పరిశీలించుట.
15. మేనేజింగ్ డైరెక్టరు మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరులకు వారి నియామకము తేదీనుండి మరియు జాయింట్ మేనేజింగ్ డైరెక్టరు (టెక్నికల్)కు వారు కంపెనీలో జనరల్ మేనేజరుగా ప్రారంభపు నియామకపు తేదీనుండి అసిస్టెంట్ గ్రూప్ గ్రాట్యుటీ లైఫ్ ఎస్యూరెన్సు స్కీము పొడిగింపు పరిశీలించుట. మరియు భారత ప్రభుత్వపువారి అవసరమైన అప్రూవల్ కొరకు దరఖాస్తు చేయుట.
16 పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థలో చేసుకొనగల ఒప్పందంలో 96 వేల రూపాయల మొత్తాన్ని 1-10-74 నుండి 30-9-1976 మధ్యకాలంలో ఏ సమయంలోనైనా పడేపి రూపాయల విలువగల కంపెనీ సమాన వాటాలకింద మార్చే క్లాజును గురించి పరిశీలించి ఆమోదించుట.

(సం) యం. హరిశ్చంద్రప్రసాద్
వెంకటరాయపురం. మేనేజింగ్‌డైరెక్టర్.
తణుకు. 10.1.1973.


# "ప్రత్యేక ఆంధ్రలోనే పేద వర్గాల పురోగతి"

## కాటూరుసభలో ఎం. ఎల్. ఎ. శ్రీ అక్కినేని భాస్కరరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, ఫిబ్రవరి 9— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంలో నే పెదుపేదలైన హరిజన గిరిజన, రైతాంగ, తదితర వెనుకబడిన దళితజాతులవారి ఆర్థికప్రగతి సాధన సులభ్యమని. అందుకోసం ఆంధ్రోద్యమంలో ఈవర్గాల ప్రజలు ముందంజ వేయవలెనని రాష్ట్ర కృష్ణాజిల్లా కాటూరులో జరిగిన బహిరంగసభలో శాసనసభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు విజ్ఞప్తి చేశారు.

సభకు ఎంపాయితీ మాజీ సర్పంచ్ శ్రీ జె. దేవసహాయం అధ్యక్షత వహిస్తూ వీర కాశాకి తోహార్లర్పించి, అందరు ఉద్యమంలో పాల్గొనవలెనన్నారు.

శాసనసభ్యులు శ్రీ ఎనుమాలా వెంకటరావు ఉపన్యసిస్తూ. మా సంస్కరణల చట్టాన్ని ఎవ్వరు అడ్డలేని కుల, మత, వర్గ రహితంగా ప్రతి పౌరుడు ప్రత్యేకాంధ్ర పోరాటంలో పాలుపంచుకొనవలెనని. అంధ్రుల మనుగడకోసం ఈఉద్యమం కొనసాగుతున్నదని వివరించారు.

కంకిపాడు సమితి అధ్యక్షులు శ్రీ పిడికిటి మాదవరావు వీరకాశాని ఆశయ సాధనకు పోలీసు కాల్పులలో అశువులను కోల్పోయిన అమర వీరుల ఆత్మశాంతికోసం ప్రత్యేక అంధ్ర రాష్ట్రోద్యమాన్ని ఉధృతం చేయవలెనని. ఈ ఉద్యమం పేదలది అని. సమైక్య రాష్ట్రంలో దాష్టలను అనుభవించినది పేదలే అని. ఎవరు ఎట్టి అపోహలకు లోనుకాక సత్వరమే రాష్ట్ర నిర్మాణానికి ప్రతి అంధ్రుడు కృషిచేయవలెనని అభిప్రాయపడ్డారు.

హరిజన విద్యార్థి నాయకులు శ్రీ మత్యా మాట్లాడుతూ. ఆంధ్రోద్యమంలో అందరు పాల్గొనవలెనని, పోతే పేదల కష్టనష్టాలే పోతాయని. ఇది ప్రతి అంధుని ఉద్యమం అని అన్నారు.

సభలో శ్రీ పుట్టగుంట శివరామకృష్ణయ్య, శ్రీ చొప్పరవు సుబ్బారావు ప్రభృతులుకూడా ప్రసంగించారు.

ఉయ్యూరుసమితి అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు సభకు అధ్యక్షత వహిస్తూ. ఈ గ్రామంలో ని హరిజనులను ఇతర గ్రామాలవారు ఆశ్చర్యంగా తిసికొని ఆంధ్రోద్యమంలో ముందుండగలరన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

నూతనాంధ్ర రాష్ట్రావతరణోద్యమంలో హరిజన, తదితర బడహీన వర్గాలవారి పాత్ర అనన్య సామాన్యమైనదనికి. ఇది అపూర్వమైన సన్నివేశం అని. హరిజనులు ఎవరికీ ఎదురూ భయపడనవసరం లేదని. పంచుటకు కత్తిగా వారు కృషిచేయవలెనని. నూతనాంధ్ర పేదల రాజ్యమని శ్రీ కాకాని రామమోహనరావు వక్కాణించారు.

## ఇందుపల్లిలో సభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గన్నవరం, ఫిబ్రవరి 9— ఢిల్లీ తో సంప్రతింపుల సందర్భంగా అంధ్రోద్యమ నాయకులు ఎవరయినాసరే అవమానాలు పరిశీకినా, అవ్వటడుగులు వేసినా వారిని ఆంధ్ర ప్రజలు క్షమించబోరని. ప్రత్యేక అంధ్ర రాష్ట్రం ఏర్పాటు వినా మరేదీఅర్హనీయాంశం కాదాని రాత్రి కృష్ణాజిల్లా ఇందుపల్లిలో జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తూ ఉయ్యూరు సమితి అధ్యక్షులు, కార్మిక నాయకులు శ్రీ కాకాని రామమోహనరావు హెచ్చరించారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీకాసుబ్రహ్మణ్యం రెడ్డి తమ వైఖరిని పునఃపరిశీలించుకొని ఆంధ్రోద్యమంలోకి రావలెనని శ్రీ రామమోహనరావు విజ్ఞప్తి చేశారు. పదవ తేదీన సామూహిక విరాహార దీక్షను జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

కానమండలి సభ్యులు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు కాకాని చౌక్‌లో జై ఆంధ్ర పతాకను ఆవిష్కరించి, ఆంధ్రోద్యమం ఇప్పుడొక మలుపు తిరిగినదని. ఇప్పుడే త్రీవతను తగ్గనీయరాదని. హరిజనులు. గిరిజనులు. ఇతర దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రావతరణ ముఖ్యమని అన్నారు. పదవ తేదీన సామూహిక విరాహార దీక్షకు సమైక్యవాదులు రాష్ట్ర జనాభాలో నూటికి ఇద్దరు ముగ్గురు మాత్రమే వున్నారని ఆయన చెప్పారు.

జిల్లా పరిషత్తు సభ్యులు శ్రీ గుజ్జుల దాలయ్య మాట్లాడుతూ: వెనుకబడిన వర్గాల వారు ఆంధ్రోద్యమంలో వెనుకబడిడానికి కారణం గ్రామసీమలలో నాయకులు పర్యటించి ఆంధ్రోద్యమాన్ని వివరించకపోవడమే నన్నారు.

కానసభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు ఆంధ్రోద్యమం జాతీయ సమస్యలకు, కేంద్రానికి వ్యతిరేకమైనదికాదని, ఇతర రాష్ట్రాల ప్రజక్తివి ఈ ఉద్యమంతో ముడిపెట్టరాదని వివరించారు. నాయకులు ప్రజలను కించపరచే సమస్యేలేదని, ప్రజాభిమతానుసారమే వారు రాయబారాలు జరుపుతారని. ఒకవైపున ఉద్యమం ఉధృతమవుతున్నా. మరొకవైపున ఉద్యమం మహోధృతంగా కొనసాగిందనసందేనని శ్రీ భాస్కరరావు హెచ్చరించారు. రేపు పదవ తేదీన జరిగే సామూహిక విరాహారదీక్షలు భావిభారత దేశ చరిత్రలో సువర్ణాక్షరలిఖితం కాగలవని ఆయన అభివర్ణించారు.

శ్రీ దేవిడ్ రాజు ఉపన్యసిస్తూ స్వరాజ్య సమరయోధుడు వీరకాశాని ఆత్మార్పణ ఫలించి తీరుతుందని, ప్రత్యేక అంధ్రరాష్ట్రావతరణ దళితవర్గాలవారికి బాంధవీయమని చెప్పారు.

కార్మిక నాయకులు శ్రీ చొప్పరవు సుబ్బారావు "ఇది ప్రజల ఉద్యమం. ఈ మహోద్యమాన్ని చూడడానికి కేంద్రానికి కనులు లేవు. వినడానికి చెవులు లేవు. ఆంధ్ర రాష్ట్ర ప్రకటన చేయడానికి నోరు పెకిలి రావడంలేదు" అని వివరించారు.

విజయవాడ విద్యార్థి నాయకులు శ్రీ వెలంపూడి సుధాకర్ మాట్లాడుతూ సి. పి. ఐ. వారికి సమైక్యత గురించి చెప్పే అర్హత లేదని, వారిలో వారికే సమైక్యతలేదని విమర్శించారు.

చెరకు రైతు సంఘం నాయకులు శ్రీ పుట్టగుంట శివరామకృష్ణయ్య ఆంధ్రోద్యమరథసారథి వీరకాశాని ఆశయం సఫలీకృతమయ్యే శుభఘడియలు రానున్నాయన్నారు.

కాకాని బ్రిగేడ్ అధ్యక్షులు శ్రీ ఆలపాటి శివాజి సమైక్యత పేర దౌర్జన్యాలను ప్రజలు సహించరని చెబుతూ. తమ బ్రిగేడ్ ఆశయాలను వివరించారు

జతేంద్ర పంచాయతీ సర్పంచ్ శ్రీ అబ్దుల్ సమద్ మాట్లాడుతూ. దీర్ఘకాలిక పోరాటానికి సమాయత్తం కావలసిన అవసరమన్నాడు.

ఇందుపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ కోగంటి జితేంద్ర హైదరాబాద్‌లోని ఎన్. జి. ఓ. సహాయార్థం 25 బస్తాల ధాన్యాన్ని శ్రీ కాకాని రామమోహన్‌రావుకు అందచేశారు. కాకాని బ్రిగేడ్‌కు రు. 116 లను కూడా ఆయన అందజేశారు.

ఒంగోలులో ప్రత్యేక రాష్ట్రాన్నికోరుతూ అన్ని వ్యాపార సంఘాలవారు జరిపిన బ్రహ్మాండమైన ఊరేగింపు

# "ఉద్యమాన్ని శాంతియుతంగా నిర్వహించండి"

## కర్నూలు బహిరంగసభలో మాజీమంత్రులు మూర్తిరాజు, కృష్ణమూర్తినాయుడు ఉద్బోధ

కర్నూలు, ఫిబ్రవరి 9—ప్రత్యేకరాష్ట్ర ఉద్యమం శాంతియుతంగా క్రమశిక్షణలో ఆందోళనను కొనసాగించుతూ మార్గాలలో క్రమబద్ధంగాలని మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజు క్షమణతో నిర్వహించాలని మొన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో మాజీ మంత్రులు విజ్ఞప్తి చేశారు.

ఎట్టణ కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగసభలో మాజీ మంత్రులు శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు. శ్రీ మూర్తి రాజు ప్రభృతులు ప్రసంగించారు.

ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు ప్రసంగిస్తూ. మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రధానమైన అంశాలను ఎన్నడూ మంత్రివర్గం సమావేశంలో చర్చించేవారు కాదని అన్నారు.

మంత్రులకు తెలియకుండానే విద్యార్థులు గైకొనేవారని ఆయన చెప్పారు. ఆయన శేషం ప్రధాని నామినేట్ చేసిన ముఖ్యమంత్రి కాబట్టి అన్ని విషయాలకు ఢిల్లీ వెళుతూ వుండేవారని శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన 30 మంది లెజిస్లేటర్లు మాత్రమే సమైక్యత కోరుతున్నారని. వారంతా ప్రస్తుతం హైదరాబాద్‌లో వున్నారని ఆయన అన్నారు. వారు కూడా వచ్చి ప్రజలతో చేరాలని శ్రీ నాయుడు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రజలను మాజీ ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు రెచ్చగొట్టారని ఈ ఉద్యమానికి అదే కారణమని ఆయన అన్నారు.

రెడ్డి. పిచ్చాలక్ష్మీరెడ్డి కె వెంకటస్వామి, రాఘవరెడ్డి, కాకి విశ్వనాథం ప్రభృతులు ప్రసంగించారు.

బహిరంగసభకుముందు పెద్ద ఊరేగింపు జరిగింది.

## "రాష్ట్ర విభజనకు సమ్మతించే వరకు చర్చలు జరపరాదు"

### వెలుదురి సభలో శ్రీ బొజ్జా వెంకటరెడ్డి ఉద్ఘాటన

రాష్ట్ర విభజనకు కేంద్రం మాత్ర ప్రాయంగా అంగీకరించేవరకు ఏదాతితో చర్చలు జరపరాదని మొన్న వెలుదురిలో జరిగిన బహిరంగసభలో కాసనసభ్యుడు శ్రీ బొజ్జా వెంకటరెడ్డి ఉద్ఘాటించారు. ఈ బహిరంగసభను కార్యాచరణ సంఘం ఏర్పాటు చేసింది.

ప్రత్యేక రాష్ట్రంకోసం ఆందోళనను ఉధృతం చేయవలసిందిగా అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సభకు పార్టి మెంటు సభ్యుడు శ్రీ కోదండ రామిరెడ్డి అధ్యక్షత వహించారు

సభలో శాసనసభ్యులు సభ్యులు శ్రీ కె. ఇ మాదన్న, కర్నూలు ఎంపాయితీ సమితి అధ్యక్షులు శ్రీ రామమూరిరెడ్డి భూదాన బ్యాంకు అధ్యక్షులు శ్రీ రామలింగప్ప శాసనసభ్యులు శ్రీ శేషయినిరెడ్డి ఎం. విజయభాస్కరరెడ్డి. కె. తిరుపతిరావు షేక్ పీర్. రామయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ కె. నాగేశ్వరరెడ్డి వందనసమర్పణ చేశారు

### కలుగొట్టపల్లి, ఉయ్యాలవాడలలో బహిరంగ సభలు

కలుగొట్టపల్లి, ఉయ్యాలవాడ గ్రామాలలో కూడా బహిరంగసభలు జరిగాయి. అక్కడ సభకు అధ్యక్షత వహించిన కర్నూలుపట్టణ కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె.ఇ.మాదన్న ప్రసంగిస్తూనే ఆర్. పి. వి ఉపసంహరించాలని. పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరారు

### "సి. ఆర్. పి. ని బహిష్కరించాలి"

జనసంఘం నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ సి ఆర్. పి. వి. సైన్యాన్ని బహిష్కరించాలని. వారికి హోటళ్ళలో ఆహారం లభించకుండా. ఇతర వస్తువులు లభించకుండా చూడాలని కోరారు.

నరసరావుపేట సమావేశం ప్రకటించిన 14 అంశాల కార్యక్రమాన్ని అమలుజరపడానికి ప్రజలు సన్నద్ధంకావాలని ఆయన కోరారు. శ్రీ కె పి చలపతిరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వి. ఎల్. నరసింహం. శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

## "ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేవరకు ఉద్యమం"

### గూడూరు బహిరంగసభలో శ్రీ మునుస్వామి ఉద్ఘాటన

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించే వరకు క్రమబద్ధంగా ఉద్యమాన్ని కొనసాగించాలని ఇక్కడకు 18 మైళ్ళ దూరంలో గల గూడూరులో మొన్న జరిగిన బహిరంగ సభలో శ్రీ మాజీ మంత్రి మునుస్వామి ఉద్ఘాటించారు.

సర్వరాయపేట సమావేశం ప్రకటించిన కార్యక్రమం అమలుకు ప్రజలు సిద్ధంగా వుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక రాష్ట్రంవస్తే హరిజనులకు, ఇతర బలహీనవర్గాలకు హానిజరగ గలదన్న వాదనను ఆయన ఖండించారు.

ఈ ఉద్యమంలో చేరిన వారందరు తమకు తాముగా చేరారేగాని వత్తిడికి లొంగి కాదని శ్రీ మునుస్వామి చెప్పారు.

భూసంస్కరణలను, ఇతర సంస్కరణలను మరింత అభ్యుదయకరమైన పద్ధతిలో అమలుజరపగలమని ఆయన హామీనిచ్చారు.

సభకు పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. కోదండరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

అంతకుముందు శ్రీయుతులు రహీం ఖాన్, కె. ఇ. మాదన్న, కె. వేణుగోపాల

# రాయలసీమలో శ్రీకొమ్మారెడ్డి ప్రభృతుల పర్యటన

## నెల్లూరుజిల్లా పరిషత్తు అధ్యక్షునితో చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 9— ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని గురించి అధ్యయనం చేసే నిమిత్తం రాయలసీమలో పర్యటిస్తున్న ప్రత్యేకవాద పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు కొమ్మారెడ్డి సూర్యనారాయణ, వెనిగళ్ళ సత్యనారాయణ, బి. రాజగోపాల రావు. పి. నరసింహారెడ్డి. శ్రీ శైలం. ఒంగోలు బహిరంగ సభలో ప్రసంగించి నిన్న ఇక్కడకు వచ్చారు.

నెల్లూరు జిల్లాలో ఉద్యమ పరిస్థితులను గురించి వారు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డితో చర్చించారు.

ఆందోళన సందర్భంగా అరెస్టయి జైళ్ళలో వున్నవారి పరిస్థితులపట్ల ఎం. పి. లు వివరం వ్యక్తపరిచారు. రాజకీయ ప్రజా ఉద్యమంలో అరెస్టయినవారిపట్ల చూపుతున్న అమానుష వైఖరికి వ్యవస్థ చెప్పాలనివారు అధికారులకు విజ్ఞప్తిచేశారు.

ప్రజాభీష్టమైన ప్రత్యేకాంధ్రను అంగీకరించేలా ఢిల్లీవారికి సత్వచెప్పవలసిందిగా వారు శ్రీ వి. గోపాలరెడ్డికి కూడా విజ్ఞప్తి చేశారు. శ్రీ గోపాలరెడ్డి నెల్లూరులో లేనందున వారు బహిరంగ ప్రకటనద్వారా విజ్ఞప్తిచేశారు. ఈ సంక్షోభపరిస్థితులలో ప్రజాప్రతినిధులవలె చూస్తూ వూరుకోవద్దని వారు ఇతర సీనియర్ రాజకీయ నాయకులకు విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర, తెలంగాణాలలోని ప్రజలు విడిపోవాలని కోరుకుంటున్నారని. రాష్ట్రీ ఆర్థిక పరిస్థితి. ప్రజలు మరింత కష్టపడకు చేదుకోకముందే రాష్ట్ర విభజనకు అంగీకరించాలని వారు కోరారు.

ప్రజలకు ప్రజాస్వామ్యంపట్ల. ప్రస్తుత ఆందోళనను ఆణచివేయడానికి తీసుకుంటున్న చర్యల ఫలితంగా కేంద్ర నాయకత్వంపట్ల విశ్వాసం పూర్తిగా తొలగిపోక ముందే, ముక్కోటి ఆంధ్రులకోర్కె. రాష్ట్ర విభజన జరగాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గ్రామోద్యోగులచే శిస్తువసూళ్ళ బహిష్కరణ

### తణుకు తాలూకా సంఘం కార్యదర్శి ప్రకటన

తణుకు, ఫిబ్రవరి 9— అన్ని ప్రభుత్వ వసూలను, ముఖ్యంగా శిస్తువసూళ్ళను విరమింపచేయడం ద్వారా ప్రభుత్వాన్ని స్తంభింపజేసేందుకు తణుకు తాలూకా గ్రామోద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ టి. ఎ. రామారావు తాలూకా గ్రామోద్యోగులను ముఖ్యంగా రాష్ట్ర సంఘాన్ని అభినందించారు.

గ్రామోద్యోగులు మరింత ఉత్సాహం, పట్టుదలతో ప్రత్యేకాంధ్ర లక్ష్యం కోసం సాగుతున్న ఉద్యమంలో కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాన్ని విభజిస్తూ రాష్ట్రపతి శ్రీ గిరి ఆర్డినెన్స్ తీసుకురావాలని ఆయన కోరారు. అలా చేసే పక్షంలో ఆంధ్రుల హృదయాలలో శ్రీ గిరి చిరకాలం నిలిచిపోతారని, ఆంధ్రలో మరింత అస్థి. ప్రాణనష్టం జరుగకుండా కాపాడినట్లవుతుందని శ్రీ రామారావు అన్నారు.

## 'చర్చలకుముందు సి. ఆర్. పి. ని ఉపసంహరించాలి'

### ఆచార్య రంగా సూచన

ఆచార్య రంగా మొన్న ఇక్కడ ఒక వత్రికా గోష్ఠితో మాట్లాడుతూ ఆంధ్రనాయకులతో కేంద్రం చర్చలు జరపడానికి ముందు ఆంధ్ర ప్రాంతంనుంచి సి. ఆర్. పి. ని ఉపసంహరించాలని చెప్పారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం ఆందోళనను శాంతియుతమార్గాలలో నిర్వహించాలని ఆయన సూచించారు.

ఆంధ్ర ఉద్యమానికి శ్రీ విజలింగప్ప. శ్రీ విశ్వనాథన్ (డి. ఎం. కె.) శ్రీ బాజ్‌పాయి. శ్రీ జె పి. కృపలాని నైతిక మద్దతు అందచేస్తున్నందుకు శ్రీ రంగా హర్షం వెలిబుచ్చారు.

ఆంధ్ర తెలంగాణా ఎం. పి. లు ప్రత్యేక బ్లాక్‌గా వ్యవహరించాలన్న నిర్ణయంపట్ల కూడా ఆయన హర్షం ప్రకటించారు.

## "సి. ఆర్. పి. ని బహిష్కరించాలి"

### కలుగొట్టపల్లి, ఉయ్యాలవాడలలో బహిరంగ సభలు

కలుగొట్టపల్లి, ఉయ్యాలవాడ గ్రామాలలో కూడా బహిరంగసభలు జరిగాయి. అక్కడ సభకు అధ్యక్షత వహించిన కర్నూలుపట్టణ కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె.ఇ.మాదన్న ప్రసంగిస్తూనే ఆర్. పి. వి ఉపసంహరించాలని. పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని కోరారు

### "సి. ఆర్. పి. ని బహిష్కరించాలి"

జనసంఘం నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ సి ఆర్. పి. వి. సైన్యాన్ని బహిష్కరించాలని. వారికి హోటళ్ళలో ఆహారం లభించకుండా. ఇతర వస్తువులు లభించకుండా చూడాలని కోరారు.

నరసరావుపేట సమావేశం ప్రకటించిన 14 అంశాల కార్యక్రమాన్ని అమలుజరపడానికి ప్రజలు సన్నద్ధంకావాలని ఆయన కోరారు. శ్రీ కె పి చలపతిరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వి. ఎల్. నరసింహం. శ్రీ కృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

## పదవతేదీన హోమియో వైద్యుల ఊరేగింపు

విజయవాడ, ఫిబ్రవరి 9— స్థానిక హానిమన్ హోమియోఎతిక్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ పింగళి సోమశేఖరి ఈ కింది విధంగా తెలియచేశారు

"పదవతేదీ సాయంత్రం మూడు గంటలనుంచి బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలువద్దనుంచి వైద్యుల ఊరేగింపు జరుగుతుంది.

ఆంధ్ర ఆయుర్వేద వైద్య మహిళా మండలి కార్యాచరణ సంఘం విజ్ఞప్తి మేరకు బయలుదేరే ఈ వైద్యులు, వైద్య సంఘాలవారి ఊరేగింపులో హానిమన్ హోమియోఎతిక్ అసోసియేషన్ ఆధ్వర్యాన బయలుదేరే హోమియోపతి ఊరేగింపులో జిల్లాలోని హోమియోపతి వైద్యులు, వైద్య సంస్థలు, ఇతర సంఘాలవారు అభిమానులు. వైద్య అధ్యాపకులు. విద్యార్థులు. కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ఊరేగింపును జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను."

# శాంతియుత ఉద్యమానికి భిన్నమైన పద్ధతులు

## ప్రభుత్వ చర్యలదృష్ట్యా అనుసరించవలసి వస్తుందని విద్యార్థి నాయకుల హెచ్చరిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 9— పెద్దయెత్తున సైనిక దళాలను రాష్ట్రంలో దించడం, అణచివేత చర్యలను కొనసాగించడం వంటి ప్రభుత్వ చర్యలవల్ల శాంతికి భిన్నమయిన పద్ధతులను విద్యార్థులు చేపట్టవలసిన పరిస్థితి ఎర్పడుతున్నదని ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విద్యార్థి కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ కె. శ్రీధరరావు, ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థి కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ ఎస్. వీరభద్రరావు, కార్యాచరణ సంఘం సభ్యులు శ్రీఎస్.ఎస్. ఆర్. ఆంజనేయులు, జి.కె రాజు ఒకప్రకటనలో స్పష్టంచేశారు

ఆంధ్ర ప్రజలు తమ ఆత్మగౌరవం కోసం, రాజకీయంగా గుర్తింపుకోసం దాహో, బ్రతుకో తెల్చుకొనాలని వారు హెచ్చరించారు.

విద్యార్థులు, సంయుక్త కార్యాచరణ సంఘం నాయకులు ఇచ్చిన కార్యక్రమాన్ని మాత్రమేకాక, ఉద్యమం త్వరగా జయప్రదమయేట్టు చేయడానికి విప్లవాత్మకమైన మార్గాలను కూడా అనుసరిస్తారని వారు పేర్కొన్నారు.

కేంద్రం ప్రతిపాదించిన రౌండ్ టేబుల్ సమావేశంవల్ల ప్రస్తుత దశలో ప్రయోజనం లేదని, ఢిల్లీ పిల్చినచో ఎవరైనా ప్రయత్నిస్తే. వారు విద్యార్థుల శవాలపై నుంచి నడిచి వెళ్ళవలసి వుంటుందనివారు హెచ్చరించారు.

విద్యార్థులు పెద్దలతో సంబంధంలేకుండా సంఘటితంగా పోరాడాలని వారు విజ్ఞప్తి చేశారు.

### సినీ ఎగిబిటర్ల ఊరేగింపు

సినీ ఎగ్జిబిటర్లు. ఉద్యోగులు ప్రత్యేకాంధ్ర కొరకు విన్న పెద్ద ఊరేగింపు జరిపారు.

### 40 మంది అరెసు

నిషేధాజ్ఞలను ధిక్కరించి అగ్నేయ రైల్వే డివిజనల్ మానేజింగ్ కార్యాలయం ముందు పికెటింగ్ జరిపినందుకు విన్న పోలీసులు 40 మందిని అరెస్టుచేశారు. వీరిలో ఎన్. జి. ఓ. లు విద్యార్థులు కూడా వున్నారు. వీరిని తరువాత బెయిల్‌మీద విడుదల చేశారు.

### కారు దగం

ఆందోళనకారులు మొన్న సుబ్బలక్ష్మి సారీలో స్టేట్ బ్యాంకు ఎదుటనే అంబాసిడర్ కారును తగులబెట్టారు. ఆంధ్ర విద్యార్థి పరిషత్‌కు చెందిన 50 మంది విద్యార్థులు శ్రీ ప్రసాదరెడ్డి. శ్రీ జి. సత్యనారాయణమూర్తి నాయకత్వాన హిందూస్థాన్ షిప్‌యార్డ్ వద్ద పికెటింగ్ జరిపారు. వీ. ఆర్. వి. రాజతో వీరు చెదిరిపోయారు.

ఆంధ్ర విద్యార్థి యువజన పరిషత్‌ల ఎ. వి. వి. రావువరావు అధ్యక్షతన సమావేశమై శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు అరెస్టువల

## బంగ్లాదేశ్‌లో ఎన్నికలు

### ముజిబ్ పార్టీకి పోటీలేకుండా పదకొండు స్థానాల లభ్యం

ఢాకా, ఫిబ్రవరి 9— బంగ్లాదేశ్ పార్లమెంటులోని మొత్తం 300 స్థానాలకు జరుగుతున్న ఎన్నికలలో పాలకపక్షమైన అవామీ లీగ్ పోటీలేకుండా పదకొండు స్థానాలను వశంపాటించుకున్నది.

నామినేషన్ల ఉపసంహరణకు గల గడువు నిన్నటితో పూర్తి అయింది.

ప్రధాని షేక్ ముజిబ్ రెండు నియోజక వర్గాల నుంచి పోటీ లేకుండా ఎన్నికైనారు. ముగ్గురు మంత్రులతోసహా మరి తొమ్మిదుగురు అవామీలీగ్ పార్టీ సభ్యులు పోటీ లేకుండా ఎన్నికైనారు.

## ఫిబ్రవరి 19 నుంచి తెలంగాణా ప్రాంతం ఉపాధ్యాయుల సమ్మె

హైదరాబాద్, ఫిబ్రవరి 9 — ప్రత్యేక తెలంగాణా కోరుతూ 19 వ తేదీ నుంచి నాల్గు రోజులపాటు సమ్మె చేయాలని తెలంగాణా ప్రాంతంలోని స్కూల్ ఉపాధ్యాయులు నిర్ణయించినట్లు ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ ఎ. శ్యామసుందరరావు, శ్రీ ఎ. రామ మబ్బారావులు నేడిక్కడ ప్రకటించారు.

ఫిబ్రవరి 11వ తేదీ తర్వాత సమ్మె చేయగలమని కాలేజీ అధ్యాపకుల సంఘం ఈ వరకే ప్రకటించింది.

# పశ్చిమ గోదావరిలో ఆంధ్రోద్యమం ఉధృతి

## పోడూరు సమావేశంలో నాయకుల సమీక్ష

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, ఫిబ్రవరి 9— పశ్చిమ గోదావరి ఆంధ్ర రాష్ట్ర ఉద్యమ కార్యాచరణ సమితి నిర్ణయాలు తయారుచేయడానికి మొన్న పోడూరు సమితి అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఎం. ఎల్. సి. శ్రీ నెక్కంటి జనార్దనరావు అధ్వర్యాన పోడూరులో సమావేశం జరిగినది.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ అల్లూరి బాపిసీదు అధ్యక్షత వహించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు స్వాగతం పలికారు.

మాజీమంత్రి శ్రీమూర్తిరాజు, కొమ్మాలపాటి గురు సమితి ప్రెసిడెంట్స్, ఇరువురు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్లు, ఇద్దరు ఎం.ఎల్.సీలు, ఆరుగురు ఎం. ఎల్. ఎలు, పంచాయతీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సమావేశంలో ఆంధ్రోద్యమాన్ని సమీక్షించి ఎస్. జి. ఓ. లను అడుకోవలెనని, అందరు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవలెనని నిర్ణయించారు.

బహిరంగ సభలో సర్వశ్రీ కె. విజయ నరసింహరాజు, అల్లూరి తిమ్మరాజు, వెంకట్రామరాజు, సుందరరామరాజు, బెనర్జీ, జనార్దనరావు, పంగారమ్మ మాట్లాడారు.

## 'ఆంధ్రసేన' స్థాపన

పాలకొల్లు, ఫిబ్రవరి 9— మొన్న ఇక్కడ ఈ కిందివారితో "ఆంధ్రసేన"ను స్థాపించారు: అధ్యక్షులు: శ్రీ కె. వి. సత్యనారాయణ, ఉపాధ్యక్షులు: శ్రీ వి. నారాయణమూర్తి, కార్యదర్శి: శ్రీ ఎం. ఎస్. ఎస్. మూర్తి, సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఆర్. శ్రీరామచంద్రమూర్తి, శ్రీ కె. శివాజీ, శ్రీ ఇ.వి. రావు కోశాధికారి: శ్రీ భాస్కరరావు, ఉప కోశాధికారి: శ్రీ జె. ఎస్. ఆర్. మూర్తి, కన్వీనర్: శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి, సహాయకులు: శ్రీ పి. మల్లవరాజు.

## అరెస్టులకు నిరసన

పాలకొల్లు, ఫిబ్రవరి 9— స్థానిక కళాశాల విద్యార్థినాయకులు "ఆంధ్రసేన" సహాయ కార్యదర్శి శ్రీ ఈరంకి వెంకటేశ్వరరావు విద్యార్థి నాయకులు శ్రీ అగస్టిన్, శ్రీ వెంకయ్యనాయుడు మొదలయినవారి అరెస్టులను తీవ్రంగా ఖండించారు.

## అరెస్టు

పాలకొల్లు, ఫిబ్రవరి 9— స్థానిక కార్యాచరణ సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఇజ్జాడ రామారావును మొన్న తెల్లవారుమున పోలీసులు అంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టుచేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తీసుకువెళ్ళారు.

## నరసాపురం బంద్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, ఫిబ్రవరి 9 — విద్యార్థి నాయకుడు శ్రీ అగస్టిన్, తదితరుల అరెస్టుల వల్ల నిరసనగా విద్యార్థి కార్యాచరణసమితి పిలుపు మేరకు మొన్న నరసాపురంలో బంద్ జరిగినది.

## డీ రేగింపులు

నరసాపురం, ఫిబ్రవరి 9— ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ పట్టణంలోని కౌరవృత్తిదారు మొన్న ఊరేగింపు జరిపారు.

రజకులు కూడా పెద్దగా ఊరేగింపు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ జరిపారు.

పట్టణ విద్యార్థులు, తదితరులు సుమారు మూడు వందల మంది ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ సైకిళ్ళపై ఊరేగింపు జరిపారు.

పెద్ద సంఖ్యలో మహిళలు కూడా ఊరేగారు.

రామచంద్రపురం, ఫిబ్రవరి 9— ఈనెల అయిదవ తేదీన స్థానిక తిలక్ హాల్‌లో 200 మంది యువకులతో "కాకాని బ్రిగేడ్" ఏర్పాటయింది.

## ఆంధ్రలో పెక్కుచోట్ల రైల్వే ఆస్తులకు నష్టం

హైదరాబాద్, ఫిబ్రవరి 9—నిన్న ప్రత్యేక ఆంధ్రోద్యమకారులు విజయనగరం రైల్వే స్టేషన్‌లో సిగ్నలింగ్ పరికరాలకు, రికార్డులకు, ఎలెక్ట్రిక్ బల్బులకు, కిటికీ అద్దాలకు నష్టంకలిగించినట్లు ఇక్కడి అధికారవర్గాలు తెలియజేశాయి.

నిన్న ఉదయం ఖంట నగరాలలోని పనస్‌నగర్, లింగంపల్లి స్టేషన్‌ల మధ్య రైల్వేట్రాక్ బోల్టులు తొలగింపబడినట్లుగా కనుగొన్నారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌వారు నిన్న మధ్యాహ్నం తిరువతికి వెళ్ళవలసిన విమాన ప్రయాణాన్ని రద్దుచేశారు. నిన్న ఉదయం బయలుదేరి వెళ్ళిన విమానం తిరువతిలో దిగకుండా వరసరి మద్రాసు వెళ్ళింది. హైదరాబాద్-కలకత్తా విమానాలు నిన్న కూడా విజయవాడలో దిగలేకపోయాయి.

## గుంటూరు-గుంతకల్లు ప్యాసింజర్ రైళ్ళ రద్దు

మొన్నటివరకు గుంటూరు - ద్రోణాచలం మధ్య నడుస్తున్న గుంటూరు-గుంతకల్లు ప్యాసింజర్ రైళ్ళను నేటిమంచి రద్దు చేసినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు

## రైల్వే ఉద్యోగులపై ఉద్యమకారుల ఒత్తిడి

రైల్వే ఉద్యోగులపై ఉద్యమకారులు, ఒత్తిడి అధికతరమైనట్లు ఆంధ్రప్రాంతంలోని పెక్కు ప్రాంతాల నుంచి వార్తలు అందాయి. ఉద్యోగులను భయపెట్టడం, బెదరింపడం జరుగుతున్నట్లు ఈ వార్తలు సూచిస్తున్నాయి.

కృష్ణాజిల్లాలోని ఉప్పులూరు స్టేషన్ మాస్టర్‌ను ఆందోళనకారులు నిన్న బెదరించినట్లు విజయవాడలోని రైల్వే ఎలక్ట్రికల్ సబ్-స్టేషన్‌లో పనిచేసే ఒక కార్మికుని మొన్న సాయంత్రం అపహరించినట్లు ఈ వార్తలు తెల్పుతున్నాయి.

మొన్న విజయవాడలో రైల్వే కాలనీలను చూడడానికి వెళ్ళిన రైల్వే అధికారులు మోటారుబండి టైరును ఆందోళనకారులు కోసివేశారట.

## అనపర్తి-ద్వారపూడి టెలిఫోన్ వైర్ల ధ్వంసం

తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తి-ద్వారపూడి స్టేషన్లమధ్య టెలిఫోన్ వైర్లను ఆందోళనకారులు తెగగొట్టినట్లు వార్తలు చేరాయి. గుంటూరు జిల్లాలోని పిఠాపురం స్టేషన్ సమీపాన ఫిష్ ప్లేట్లను తొలగించారు.

విడదివోలు స్టేషన్‌కు క్యాబిన్‌కు మధ్య టెలికమ్యూనికేషన్ లింకులను ధ్వంసం చేశారు. టెలిఫోన్, బ్లాక్ పరికరాలకు నష్టం కలిగించారు.

పాతబూరు-పిరంగిపురం స్టేషన్లమధ్య ట్రాక్ మంచి ఫిష్‌ప్లేట్లను, బోల్టులను తొలగించారు

నందిగామలో పోస్టు బాక్సులు, పోస్టాఫీసు వర్షిచరికు ఆందోళనకారులు నిప్పు పెట్టారు.

## భీమవరంలో అఖండజ్యోతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, ఫిబ్రవరి 9— ఆంధ్ర అమరవీరుల స్మృతిచిహ్నంగా ఆంధ్రయువ సేనవారి ఆధ్వర్యాన మొన్న స్థానిక ప్రకాశం చౌక్‌లో అమరవీరుడు శ్రీ పిన్నింటి రామకృష్ణంరాజు తల్లి అఖండజ్యోతిని వెలిగించారు.

కన్వీనరు శ్రీ నాని గంగాధరం అమర వీరులకు జోహారు అర్పించారు.

శ్రీ ఈశ్వరరావు అఖండజ్యోతి వందే కాన్ని గానంచేశారు.

## చీరాలలో మహిళల నిరసన ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఫిబ్రవరి 9— చీరాల తాలూకా కార్యాచరణ సమితి మహిళా మండలి విభాగం, స్థానిక మహిళా మండలి సభ్యులు ఇటీవల అప్పికట్లలో ప్రశాంతంగా ఆందోళన కొనసాగిస్తున్న మహిళలపై పోలీసులు జరిపిన దౌర్జన్యాలపట్ల నిరసన ప్రకటిస్తూ మొన్న ఇక్కడ ప్రదర్శనలు జరిపారు.

తర్వాత శ్రీమతి ఎం. వి. సుబ్బమ్మ ఇక్కడ "ఆంధ్ర రత్న" విగ్రహం సమీపాన జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు.

### మహిళల ఊరేగింపు

చీరాల, బాపట్ల, అప్పికట్ల జేపేడు, కారంచేడు తదితర గ్రామాలకు చెందిన సుమారు మూడు వేలమంది మహిళలు పెద్ద ఎత్తున ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో ప్రదర్శకులు పోలీసుల దౌర్జన్య చర్యలను ఖండిస్తూ వినాదాలు చేశారు. సి.ఆర్.పి. బి.ఎస్.ఎఫ్. సైనిక దళాలను ఉపసంహరించాలని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ వినాదాలు చేశారు.

ఊరేగింపు అనంతరం జరిగిన బహిరంగ సభకు స్థానిక మహిళా మండలి కార్యదర్శిని శ్రీమతి జాగర్లమూడి పద్మావతి అధ్యక్షత వహించారు.

సభలో శ్రీమతి జూపూడి హైమావతి (జనవర్గం మహిళా విభాగం కన్వీనర్) మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతంలోని అమాయక ప్రజలను ప్రభుత్వం ఒక పథకం ప్రకారం హతమారుస్తున్నట్లు ఆరోపించారు.

ఆంధ్ర ప్రాంతంలోని కేంద్ర రిజర్వు పోలీసు దళాలను ఉపసంహరించి స్థానిక ప్రాంతంలో శాంతియుత వాతావరణం నెలకొనడానికి వీలు కలుగుతుందని ఆమె అన్నారు.

తర్వాత శ్రీమతి ఎం. వి. సుబ్బమ్మ ప్రసంగిస్తూ అప్పికట్ల రైల్వే స్టేషన్‌లో ఆందోళన కొనసాగిస్తున్న ప్రత్యేక రాష్ట్రోద్యమకారులపై పోలీసులు జరిపిన దౌర్జన్య చర్యల గురించి వివరించారు.

అప్పికట్ల స్టేషన్‌లో పిలిపివేసిన రైలులోని ప్రయాణీకులకు వాడు, తదితరు ఆహారం అందార్చాలను సరఫరా చేశారని. అయితే మూడవ తేదీ ఉదయంవరకు నిర్బంధించబడిన 50 మంది మహిళలకు ఆహారం అందారాలుగాని, కనీసం కాపీగాని యివ్వలేదని నిర్బంధంలో వున్న సమయంలో వారిని ఎటు కదలనివ్వలేదని ఆమె చెప్పారు. గిర్జి పతిగారున్ను శ్రీమతి కాంతమ్మని కేంద్ర రిజర్వు పోలీసులు పెట్టిన హింసల గురించి ఆమె ప్రస్తావించారు.

సభలో శ్రీమతి గద్దె కృష్ణకుమారి (గుంటూరు) శ్రీమతి కె కమలాదేవి, శ్రీమతి జి వసుంధర కూడా మాట్లాడారు.

### ప్రధాని శ్రీమతి గాంధికి శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తి

ఆంధ్ర ప్రాంతంలో ప్రజా ఉద్యమంగా కొనసాగుతున్న ప్రత్యేక రాష్ట్రోద్యమాన్ని వక్రంగా చిత్రించ వద్దని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి విజ్ఞప్తి చేస్తూ శాసనమండలి సభ్యుడు శ్రీ అక్కల కోటయ్య ఒక ప్రకటన చేశారు. ఆంధ్రప్రజలు ముక్తకంఠంతో కోరుతున్న ప్రత్యేక రాష్ట్రం కోర్కెను మన్నించాలని ఆంధ్ర రాష్ట్ర స్థాపనకు అనుమతి తెలుపుతూ వెంటనే ఒక ప్రకటన చేయాలని ఆమెను కోరారు.

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల ప్రజలు రాష్ట్రవిభజన కోరుతున్నారని, వారికోర్కెను ఇకనైనా పరిగణనలోకి తీసుకొని ఉభయ ప్రాంతాల అభిప్రాయాన్ని గౌరవించాలని ప్రధానికి శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తి చేశారు.

## సినీ పరిశ్రమకు శ్రీ వెలుగొండయ్య కృతజ్ఞత

కర్నూలు, ఫిబ్రవరి 9— అంటనగరాలలోని ఎస్. జి. ఓ.లకు సహాయంగా లక్ష రూపాయలను ఇప్పుడు విరాళంగా ఇచ్చిన మరి 15 రోజులలో మరొక లక్ష విరాళంగా ఇవ్వడానికి హామీ ఇచ్చినందుకు తెలుగు సినీ పరిశ్రమకు రాష్ట్ర ఎస్.జి ఓల సంఘం అధ్యక్షుడు శ్రీ వెలుగొండయ్య కృతజ్ఞత తెలియజేశారు.


## UNION PUBLIC SERVICE COMMISSION

**Advertisement No. 6**

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1973 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms, indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1964 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 12th March, 1973 (26th March, 1973 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 1 permanent. Posts at S. Nos. 7, 8, 14 and 15 permanent but appointment will be made on temporary basis. Posts at S. No. 3 temporary but likely to continue on long term basis. Posts at S. Nos. 4, 5, 9, 10 and 11 temporary but likely to continue indefinitely. Posts at S. No. 16 temporary but likely to continue indefinitely on year to year basis. Posts at S. Nos. 2, 6, 12 and 13 temporary but likely to continue.

Two posts at S. No. 6 and three posts at S. No. 16 reserved for Scheduled Castes candidates. One post at S. No. 6 reserved for Scheduled Tribes candidates. Posts at S. Nos. 2, 5, 8 and two posts at S. No. 13 reserved for Scheduled Castes candidates who alone need apply. One post at S. No. 12 and four posts at S. No. 13 reserved for Scheduled Tribes candidates who alone need apply. One post at S. No. 4 reserved for Scheduled Castes candidates, if available; otherwise to be treated as reserved for Scheduled Tribes candidates. Post at S. No. 10 reserved for Scheduled Castes candidates but to be treated as unreserved if no such suitable candidate is available.

Post at S. No. 15 reserved for Emergency Commissioned/Short Service Commissioned Officers who were commissioned in the Armed Forces on or after 1-11-1962 but before 10-1-1968 or who had joined any pre-Commission training before the latter date, but who were commissioned after that date and are released/invalided owing to disability attributable to military service/due to be released, if available; otherwise to be treated as unreserved.

**1. One Editor (Shagirath), Ministry of Irrigation & Power.** Pay Rs. 700—40—1100—50/2—1250. Age limit 45 years. Qualifications essential (i) Degree, preferably in Engineering, of a recognised university or equivalent. (ii) About five years' experience of editing/journalistic work in responsible capacity, including experience of writing articles on technical subjects in simple English.

**2. One Senior Research Officer (Education & Manpower), Planning Commission.** Pay Rs. 700—40—1100—50/2—1250. Age limit 40 years. Qualifications essential (i) Master's degree in Economics or Statistics or Education. (ii) About five years' research experience in the field of education and manpower.

**3. Two Executive Engineers, Ganga Basin Water Resources Organisation, Ministry of Irrigation & Power.** Pay Rs. 700—40—1100—50/2—1250. Age limit 40 years. Qualifications essential (i) Degree in Civil Engineering of a recognised university or equivalent. (ii) About three years' experience of hydrological measurements as an Assistant Executive Engineer or five years as Assistant Engineer.

**4. Two Lecturers in Chemistry, National Defence Academy, Kharakvasla, Ministry of Defence.** Pay Rs. 400—30—800—50—950 plus Rs. 150 p.m. special allowance. Age limit 35 years. Qualifications essential (i) Good academic record with at least second class Master's degree in Chemistry of a recognised university/institution or equivalent. (ii) About two years' teaching/research experience.

**5. One Analyst, Ministry of Health & Family Planning (Department of Family Planning).** Pay Rs. 400—40—590—600—35—670—EB—35—950. Age limit 40 years. Qualifications essential (i) Master's degree in Statistics or Economics/Mathematics/Commerce with Statistics as a subject of a recognised university or equivalent. *Or* Degree of a recognised university with Mathematics/Statistics or Economics as a subject plus a recognised diploma awarded after two years' post-graduate training at a recognised statistical institute. (ii) About two years' experience of collection and interpretation of data pertaining to sales and forecasting of sales in a Government department, semi-Government organisation or business concern of repute.

**6. Ten Inspectors of Explosives, Ministry of Industrial Development (Department of Industrial Development).** Pay Rs. 400—400—450—90—600—35—670—EB—35—950. Age limit 32 years. Qualifications essential: M.Sc. degree in any branch of Chemistry including Chemical Technology or degree in Chemical Engineering of a recognised university or equivalent.

**7. Two Technical Officers, National Sample Organisation, Department of Science & Technology, New Delhi.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 40 years. Qualifications essential: A Master's or equivalent Honours degree of a recognised university in Geography or Geology or an allied subject. *Or* A Bachelor's degree with at least two years' experience of technical work in organisation connected with drawing and printing of maps and atlases.

**8. One Lecturer in Persian, School of Foreign Languages, Ministry of Defence.** Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age limit 40 years. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) Degree or Diploma of a recognised university/institution or equivalent in Modern Persian. (iii) Proficiency in English.

**9. One Subject Specialist (Sanskrit), State Institute of Education, Directorate of Education, Delhi Administration, Delhi.** Pay Rs. 400—30—640—EB—40—800. Age limit 35 years. Qualifications essential (i) Master's degree in Sanskrit of a recognised university or equivalent. (ii) Degree/Diploma in Education or Teaching of a recognised university/institution. (iii) About five years' teaching experience in Sanskrit. (iv) Experience in educational research and curriculum development.

**10. One Technical Officer (Biological Control), Directorate of Plant Protection, Quarantine & Storage, Ministry of Agriculture (Department of Agriculture).** Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age limit 30 years. Not relaxable for Government servants. Qualifications essential (i) M.Sc. degree or Associateship of I.A.R.I. or B.Sc. (Agriculture)/B.Sc. degree with Zoology or Agricultural Zoology (Specialisation in Entomology) of a recognised university or equivalent qualifications. (ii) About two years' experience in case of M.Sc. degree holders and about five years' experience in case of B.Sc. degree holders of research in insect pests and the methods of their control. (iii) Some practical knowledge of the methods of control of pests with special reference to biological control.

**11. One Subject Specialist (Commerce), State Institute of Education, Directorate of Education, Delhi, Delhi Administration.** Pay Rs. 400—30—640—EB—40—800. Age limit 35 years. Qualifications essential (i) Master's degree in Commerce of a recognised university or equivalent. (ii) Degree/Diploma in Education or Teaching of a recognised university/institution. (iii) About five years' teaching experience in Commerce. (iv) Experience in educational research and curriculum development.

**12. Two Technical Assistants (Advertising Hindi), Directorate of Advertising & Visual Publicity, Ministry of Information & Broadcasting.** Pay Rs. 325—15—475—EB—20—575. Age limit 35 years. Qualifications essential (i) Degree of a recognised university with Hindi as an elective subject. (ii) About three years' experience of proof reading, casting of media estimates in an advertising agency/printing press/advertising department of a newspaper or a periodical or comparable experience in a Government or commercial organisation.

**13. Six Evaluators, Central Hindi Directorate, Ministry of Education & Social Welfare.** Pay Rs. 325—15—475—EB—20—575. Age limit 40 years. Qualifications essential (i) Second class Master's degree in Hindi with English as one of the subjects at degree level of a recognised university or equivalent. (ii) Degree/Diploma in Education of a recognised university or institution. (iii) About three years' experience of teaching Hindi preferably to non-Hindi speaking people.

**14. One Senior Research Assistant, Forward Markets Commission, Bombay.** Pay Rs. 325—15—475—EB—20—575. Age between 20 and 35 years. Qualifications essential (i) At least second class Master's or equivalent Honours degree in Economics or Commerce of a recognised university. *Or* At least second class degree in Economics or in Commerce of a recognised university; and Degree in Law of a recognised university, or Membership of the Institute of Chartered Accountants, or Training in statistical methods in a recognised institute. (ii) Experience in dealing with organisational and financial problems or collecting economic intelligence and preparing reports or teaching or research at a collegiate institution.

**15. One Senior Economic Investigator, Tariff Commission, Bombay.** Pay Rs. 325—15—475—EB—20—575. Age limit 30 years. Qualifications essential (i) Second class Master's or equivalent Honours degree of a recognised university in Economics or Commerce or equivalent. (ii) About two years' experience of economic research/investigations.

**16. Seven Research Assistants, Central Hindi Directorate, Ministry of Education & Social Welfare.** Pay Rs. 325—15—475—EB—20—575. Age limit 35 years. Qualifications essential (i) *For three posts (Category I)*: Degree of a recognised university or equivalent in Electrical Engineering with sound knowledge of Hindi and English. *For two posts (Category II)*: Degree of a recognised university or equivalent in Mechanical Engineering with sound knowledge of Hindi and English. *For two posts (Category III)*: Degree of a recognised university or equivalent in Civil Engineering with sound knowledge of Hindi and English. (ii) *For Categories I, II & III*: Experience of translation work from English to Hindi and *vice versa* or experience of terminological, lexicographical and literary journalistic work involving use of Hindi.

davp 560(48)/72



## రెండు కోట్లకు పైగా ప్రజలు 501 సబ్బును మాత్రమే ఉపయోగిస్తున్నారు.

- వారికి తెలుసు. 501 సబ్బుతో ఉతికిన బట్టలు శుభ్రంగా, కాంతివంతంగా ఉంటాయని.
- 501 సబ్బుతో ఎక్కువ బట్టలు ఉతకవచ్చు మరియు వాటిని రాతిమీదవేసి కొట్టవలసిన పనిలేదు.
- 501 సబ్బు మిగతా సబ్బులకంటే ఎక్కువ రోజులు వస్తుంది.

కోట్లకొలది ప్రజలకు పసందైన సబ్బును మీరూ వాడండి

OBM-3508 TEL



## దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ డివిజన్

### టెండరు నోటీసు నెం. 305 & 306

ఈ క్రింద వివరించిన పనులకు సీలువేయబడిన టెండర్లు ది 21 2 1973 సాయంత్రం గం॥ 15-00 ల వరకు కోరబడుచున్నవి.

1. టెండరు నెం 305 —

సత్యనారాయణపురం (రెసిడ్యుయల్ వర్క్స్) వద్ద నివ్వంది క్వార్టర్లకు నీరు మరియు డ్రైనేజ్ సదుపాయాలు కల్పించుట.

సుమారు విలువ రూ 72 857/—

ఎర్నెస్టుమని డిపాజిట్ రూ 1.622/—

2. టెండరు నెం 306 —

దొనకొండ-నీటి సౌకర్యం కిమీ తప్పై 150 మిల్లీమీటర్ల డియాట్యూబ్ బావి ఏర్పాటు చేయుట.

సుమారు విలువ రూ 13.000/—

ఎర్నెస్టుమని డిపాజిట్ రూ 325/—

(ప్రతి టెండరు ఫారానికు రు. 10/-లు (పది రూపాయలు) (తిరిగి రావను ఇవ్వబడినది) చీఫ్ క్యాషియర్. సౌత్ సెంట్రల్ రైల్వే. సికింద్రాబాదు లేక డివిజనల్ కాషియర్ (పే) విజయవాడ లేదా సౌత్ సెంట్రల్ రైల్వేకు పంపించిన ఏ స్టేషన్ మాస్టరుకైనను చెల్లించి అందుకుగాను పొందిన రసీదును టెండరు ఫారము కొరకు డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్) సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ వారి ఆఫీసుకు పంపుకొనే దరఖాస్తుకు జతపర్చాలి.

టెండరు ఫారములు స్వయంగా పొందుటకు ఆఖరు తేదీ 19-2-1973.

మరియు పోస్టుద్వారా ది. 12-2-1973.

pub 420/72-73







Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao